

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 24 జులై 2025

పేజీలు 10


# ఎక్సైజ్‌శాఖలో 'కి'లేడి ఆఫీసర్



వివరాలు 2 లో..

మద్యం సిండికేట్లతో మందుబాబులు గగ్గోలు

క్వార్టర్ బాటిల్‌పై రూ.30 నుంచి రూ. 50 అదనంగా బాదుడే బాదుడు

ముఖ్యమంత్రి ఉమ్మడి సొంత జిల్లాలో ఎక్సైజ్ అధికారుల బరితెగింపు..

స్థానిక నాయకుల ఆధ్వర్యంలో బెల్ట్ షాపులకు బాహటంగానే వేలం పాటలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్**

గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం పెను సంచలనమే సృష్టించింది. ఇదే కేసుకు సంబంధించి సిట్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇంకా ఈ కేసులో పలువురు ప్రముఖులు అరెస్ట్ అయ్యే అవకాశం ఉందని సిట్ ఇప్పటికే హింట్ ఇచ్చింది. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా బెల్ట్ షాపులు నిర్వహించినా.. మద్యం ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయించినా.. వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని పత్రికా ముఖంగా హెచ్చరించిన విషయం విధితమే. అయితే ఏముంది గర్వకారణం... శ్రీకాళహస్తి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కిలేడి ఆఫీసర్ ముందు ముఖ్యమంత్రి ప్రకటనలు సైతం తుత్తునయ్యలే అవుతున్నాయి. ఔను..! ఇది ముమ్మాటికి నిష్టూర సత్యమే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మడి సొంత జిల్లాలోని శ్రీకాళహస్తిలో స్థానిక మండల నేత ఆధ్వర్యంలో మద్యం సిండికేట్లు జడలు విప్పుతున్నాయి.

అక్రమ మద్యం అమ్మకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. సాక్షాత్తు ఎక్సైజ్ ఆఫీస్ ఇలాకాలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఇక్కడ మందు దొరకని ఊరు అంటూ లేదంటే అతిశయోక్తి కాదు. శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా 200-250 బెల్ట్ షాపులు ఉన్నట్టు భోగట్ట. ఎక్సైజ్ ఆఫీస్ పరిసర ప్రాంతంలోనే ఐదు బెల్ట్ షాపులు ఉన్నాయి.



నిబంధనలు తుంగలోకి..

## అక్రమ డబ్బులు జేబులోకి..!


వివరాలు 2 లో..


చెత్త రాజకీయాలు మా చేతకాదు..

## చెప్పిందే చేసి చూపిస్తాను..



సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్


వివరాలు 5 లో..







# జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలి.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు



- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుంది
- ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్
- జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్స్ ఏర్పాట్లను పగడ్బందీగా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం
- జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 14, 15వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరిగే జాతీయ మహిళా సాధికారితకు సంభందించిన కాన్ఫరెన్స్ ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. బుధవారం ఉదయం స్థానిక తిరుపతి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు , రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్యప్రసాద్, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ సూర్యదేవర, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఓఎస్‌డి, పెట్టన్న చౌదరి, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు, టిటిడి ఈఓ. శ్యామలరావు, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగరపాలక కమీషనర్ ఎన్.మౌర్యలతో కలసి సెప్టెంబర్ 14, 15 తేదీలలో తిరుపతి నందు జరిగే జాతీయ మహిళా సాధికారత సదస్సు నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష సమావేశం


మిగతా 2 లో..





# నిబంధనలు తుంగలోకి.. అక్రమ డబ్బులు జేబులోకి..!

చెత్తపై సంపద
కార్మికుల కష్టాన్ని మ్రింగేస్తున్నాడు
అనుమతి లేని వాహనాలలో చెత్త తరలింపు
షార్‌లో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి చేతివాటం

**సుళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** కేంద్ర భద్రత, బలగాల మధ్య నడుస్తున్న శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో నిబంధనలు తుంగలోకి తొక్కి అక్రమ మార్గంలో సంపాదనను జేబులోకి వేసుకుంటున్నారు. వాన, ఎండ తేడా లేకుండా చెత్త చెదారాలను తొలగిస్తున్న కార్మికుల చెమటలతో కాంట్రాక్టర్ సూపర్వైజర్ ముసుగు వ్యాపారం చేస్తున్నాడు. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో ఈ కాంట్రాక్టర్ అవినీతి భగత్వాలు వెలుగులోకి వస్తున్నాయి. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్లో పనిచేసే ఉద్యోగస్తుల నిలయాలలోని కాలనీలు అయినా డి ఓ ఎస్ కాలనీ, డి ఆర్ డి ఎల్ కాలనీ, కె ఆర్ పి కాలనీలకు క్లీనింగ్ సెక్టార్లకు చెన్నైకి



చెందిన ఓ కాంట్రాక్టర్ తీసుకున్నారు. ఈ కాలనీలో నిబంధన ప్రకారం కూలి పనికి శ్రీహరికోట కాలనీకి చెందిన వారిని తీసుకోవాలి. అయితే వారికి నడిచేందుకు బూట్లు, చెత్త చెదారం క్లీన్ చేసేందుకు చేతికి గ్లౌజులు, మూతికి మాస్కు, తలకి టోపీలను కాంట్రాక్టర్ వారు అందించాలి. ఏడాదికి రెండుసార్లు వారికి ఈ సేఫ్టీ పరికరాలను అందించాలి. అయితే ఈ కాంట్రాక్టర్ పనిచేసే కూలీలకు అంతకుమాత్రమే అందిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ఈ కార్మికులకు అందించవలసిన చీపర్లు, బీచింగు, క్లీనింగ్ శానిటైజర్లు, తదితర వస్తువులను ఈ సూపర్వైజర్ చేత వాటం మరొక షాపులో అమ్మేస్తున్న వీడియోలు ఆలస్యంగా విలువలోకి వచ్చాయి.6 అయితే ఈ లాంటి అమ్మ కాలు షరా మాములే గా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ లాంటి కాంట్రాక్టర్ల పై సంబదిత అధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైన ఉంది.

## ఎక్సైజ్ శాఖలో 'కి' లేడి ఆఫీసర్

### మొదటిపేజీ తరువాయి

క్వార్టర్ బాటిల్‌పై రూ.30 నుంచి రూ.50 అదనంగా మందుబాబుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. అయితే తాజాగా బెల్ట్ షాపులకు గ్రామాల వారీగా బహిరంగ వేలం వేస్తున్నారు. మద్యం షాపు పరిధిలో జరిగిన ఈ వేలం పాటల్లో మండల నేత, ఎక్సైజ్ శాఖలోని ఆ ఉన్నతాధికారిణి కీలక పాత్ర పోషించారు. ఊరికి మొత్తం ఒకే బెల్ట్‌షాపు ఉండేలా ఒప్పందం చేశారు. గ్రామంలో ఇతరులు బెల్ట్ షాపులు పెట్టకూడదని, ఇతర బ్రాందీ షాపుల వారు ఆ గ్రామానికి సరుకు ఇవ్వకూడదని, సదరు బ్రాంది షాపు నుంచే సరుకు సరఫరా అయ్యేలా ఒప్పం దం కుదిర్చారు. ఇంత బరితెగింపుగా మద్యం సిండికేట్లను ఏర్పాటు చేయడం, బెల్ట్ షాపులు నిర్వహించేలా లోపాయికారి ఒప్పందాలు కుదరచడం ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మద్యం ఏరులై పారిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు, స్థానిక మండల నాయకుల ధన దాహంతో కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. ఓవైపు గత ప్రభుత్వం లో జరిగిన మద్యం కుంభకోణంపై వరుస ప్రకటనలు గుప్పిస్తున్న కూటమి ప్రజా ప్రతినిధులు శ్రీకాళహస్తిలో జరుగుతున్న వ్యవహారానికి ఏం సమాధానం చెబుతారు..? ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోకపోతే.. శ్రీకాళహస్తిని మోడల్ గా తీసుకొని ఇతర నియోజక`వర్గాల్లో కూడా ఆ మాటకొస్తే కుప్పం నియోజకవర్గంలో కూడా ఇదే దుస్సంప్ర దాయం చోటుచేసుకున్న ఆశ్చర్య పోనవసరం లేదేమో..!! స్థానిక మండల నాయకులను అడ్డం పెట్టుకొని వ్యవహారం నడుపుతున్న ఎక్సైస్ శాఖ అధికారిణి భరతం పట్టకపోతే కూటమి అభాసపాలు కాక తప్పదేమో..? అంటున్నారు మందుబాబులు.

## కుక్క పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులు..

### వైసిపి నేత ఉన్నం వాసుదేవ నాయుడు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం పొయ్య ఎస్సీ కాలనీలో విద్యుత్ షాక్‌తో కుక్క పార్వతమ్మ మంగళవారం మరణించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోగిల సుబ్రహ్మణ్యం మృతురాలు పార్థివ దేహానికి నివాళులర్పించి, వారు అంతక్రియలు ఖర్చులకు తన వంతు సహాయం చేసి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, వారితోపాటు వైసిపి నాయకులు నివాళులర్పించారు.



## బోయకొండపై టికెట్ల విక్రయాల్లో మోసంపై విచారణ

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** బోయకొండలో టికెట్ల వ్యవహారంలో సిబ్బంది చేతివాటం ప్రదర్శించడం పట్ల విచారణ చేపట్టారు. ఇటీవల కాలంలో బోయకొండపై పెద్ద భోగం టికెట్ల విషయంలో రూ 40 వేల వరకు అవినీతి జరిగిందని ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బోయకొండకు చేరుకుని విచారణ చేపట్టారు. ఆలయ అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గురజాల నివాసానికి కర్నాటక భాజాపా ఎమ్మెల్యేలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గృహానికి బుధవారం కర్ణాటక రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నేత, భాజపా ఎమ్మెల్యే ఆర్.అశోక్ , దొడ్డబల్లాపూర ఎమ్మెల్యే ధీరజ్ మునిరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానించి ప్రజాప్రతినిధులు, స్థానిక తేదేపా నాయకులకు పరిచయం చేశారు. అల్పాహారం అనంతరం వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు.





## యానాదుల ఇళ్ల నిర్మాణానికి కృషి

### లక్ష్మణ రాజు (పతిరాజు)

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** యానాదుల ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకుడు లక్ష్మణ రాజు (పతి రాజు) అన్నారు. మండలంలోని శెట్టిపేట పంచాయతీ ఎర్రగానిపల్లి సమీపంలో గల యానాదులకు ఇళ్లను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి యానాదులకు ఇల్లు నిర్మిస్తామని వైసిపి నాయకుడు కాంట్రాక్టర్ అవతారమెత్తి నాసిరకంగా నిర్మాణం చేపట్టాడన్నారు. గోడలకే పరిమితం చేస్తూ అర్ధాంతరంగా నిలిపేశారని ఆయన అన్నారు. తాను యానాదులకు ఇల్లు నిర్మించి పూర్తి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వారి ఇల్లు నిర్మాణాలకు భూమి పూజ చేశారు. దీంతో యానాదుల్లో ఆనందం వెల్లి విరిసింది. దశాబ్దాల తరబడి పూరి గుడిసెలో నివాసముంటున్న తమకు లక్ష్మణ రాజు (పతి రాజు) ఇళ్లను నిర్మించి ఇస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ హరి రాయల్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్తీక్ రాయల్, నాగరాజు రెడ్డి, మంజునాథ్ స్థానిక యానాద కుటుంబాలు పాల్గొన్నాయి.

## సమస్యల పరిష్కారమే వ్యాపార లక్ష్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** వ్యాపారం కేవలం లాభాల కోసం కాదని, సమస్యలకు సరైన పరిష్కారాలు గుర్తించడమే వ్యాపార లక్ష్యమని జాతీయ శిక్షకుడు డాక్టర్ ఎన్.బి.హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కరకంబాడి రోడ్డులోని ఎస్వి ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం వ్యాపార సంస్థల్లో ఎదురయ్యే సవాళ్లు, పరిష్కార మార్గాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఇందులో ముఖ్య వక్తగా డాక్టర్ ఎన్.బి.హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పారిశ్రామిక, వ్యాపార సంస్థల నిర్వహణపై అవగాహన కల్పించారు. వ్యవస్థాపకులు సమస్యలను గుర్తించి, వాటికి వినూత్న పరిష్కారాల రూపకల్పన చేయాలన్నారు. వ్యాపార అభివృద్ధి అంశాలపై తన అనుభవాన్ని పంచుకున్నారు. మార్కెట్ లోని శూన్యతను గుర్తించి వ్యూహాత్మక ఆలోచనలు, విలువల ఆధారిత సేవలపై దృష్టి పెట్టాలన్నారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎం.నీరజ, సమన్వయ కర్త డాక్టర్ ఎస్.కలేషా మస్తాన్ వలి డాక్టర్ ఎస్ గౌతమి, ఎం.నాగరాజ నాయుడు, బోధన సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## పీహెచ్డీకి అర్హత సాధించిన నాగశ్రీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వియూ పర్ఫామెన్స్ ఆర్ట్స్ విభా గానికి చెందిన మ్యూజిక్ రెండవ సంవత్సరం విద్యార్థిని ఆదోని నాగశ్రీ యుజిసి నిర్వహించిన నెట్ పరీక్షలో అర్హత ఉంది పీహెచ్డీ పరిశోధన చేసేందుకు అర్హత సాధించింది. ఆదోని వెంకట రమణా రావు, ఆదోని స్వర్ణలత కుమార్తె నాగశ్రీ శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో పర్ఫామెన్స్ ఆర్ట్స్ విభాగంలో మ్యూజిక్ రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నారు. పీహెచ్డీకి అర్హత సాధించడంతో నాగశ్రీకి పలువురు అధ్యాపకులు డాక్టర్ టి.గిరిజ శేషమాంబ, డాక్టర్ జె.శంకర్ గణేష్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల అధిరోహించాలని ఆకాంక్షించారు.



# అడవి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

**శాంతిపురం: మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చెంగుబల్ల గ్రామం వద్ద మంగళవారం రాత్రి అడవి కుక్కలు దాడి చేసి 20 గొర్రెలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు చెంగుబల్ల గ్రామానికి చెందిన కృష్ణప్ప గొర్రెల పెంపకం ద్వారా జీవనోపాధి చేసుకుంటున్నాడు. అతని వద్ద ఉన్న 37 గొర్రెలను షెడ్డులో వదిలి నిద్రిస్తుండగా మంగళవారం రాత్రి అడవి కుక్కలు చొరబడి గొర్రెల పై దాడి చేశాయి. ఈ దాడిలో 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. బుధవారం ఉదయం షెడ్యూల్లో గొర్రెలు మృతి చెంది



ఉండడానికి గమనించి చిరుత దాడి చేసి ఉంటుందని అనుమానంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎఫ్ఆర్ఓ జయశంకర్ తాసిల్దార్ శివయ్య వెటర్నరీ డాక్టర్ ఆమని మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. మృతిచెందిన గొర్రెలను వెటర్నరీ డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అడవి కుక్కల దాడితోనే గొర్రెలు మృతి చెందినట్లు ఎఫ్ఆర్ఓ వెటర్నరీ డాక్టరు నిర్ధారించారు. దీంతో సుమారు మూడు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు కృష్ణప్ప తెలిపాడు. గొర్రెలు మృతి కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల అవుతున్న సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలో కొట్టేసాయి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రారంభమై నాలుగు వీధులు, పానగల్, ఏపీ సీడ్స్ వరకు సాగి పెల్లి మండపం మీదగా బస్టాండ్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, జన సైనికులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్టేసాయి మాట్లాడుతూ హరిహర వీరమల్లు చిత్రం చారిత్రాత్మకమైన చిత్రమని, ఈ చిత్రం చరిత్రను సృష్టించబోతుందని అన్నారు. అలాగే హరిహర వీరమల్లు చిత్రంలో చరిత్రలో మొగలలు పాలనలో జరిగిన ఆకృత్యాలు గురించి హిందువులపై జరిగిన దాడులపై చిత్రం ఉంటుందని, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత విడుదలవుతున్న మొదటి చిత్రం కావున పవన్ కళ్యాణ్ అభిమానులు జన సైనికులు ఈ చిత్రం కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని ఈ సినిమా బాక్స్ ఆఫీసు బద్దలు కొడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, పేట చంద్ర, పేట చిరంజీవి,పర్వతాల హరి,ఢిల్లీ బాబు, రాఘవ, బద్రి, శశి, మోహన్, మహేష్, లక్ష్మణ్,మణి, చందు, సురేష్, ప్రదీప్, రాజా సాయి తేజ హరికృష్ణ భాను ముని చంద్ర,మనోజ్, నవీన్. జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు ఐడి కార్డులు వితరణ



**కేవీబీ పురం మేజర్‌న్యూస్:** కేవీబీ పురం మండలంలోని వేములపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు, గుర్తింపు కార్డులను బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, స్కౌట్స్ అండ్ గైడ్స్( మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ మరియు స్పోర్ట్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిఎం శేఖర్ యాదవ్ వితరణ చేసినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా పి ఎం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అందుకోవడమే తన ఆకాంక్షాన్ని తెలిపారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన ఎటువంటి పనైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు టి లక్ష్మీపతి, ఆర్ రవికుమార్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ శివ శేఖర్,సి ఆర్ పి సూపర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండాపురంలో పొలం పిలుస్తోంది



**వాకాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండా పురం, కాశీపురం గ్రామాలలో బుధవారం వ్యవసాయశాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ ఏడీ నాగార్జున్‌సాగర్ పాల్గొని రైతులకు పంటల భీమా, ఈ-పంట, పచ్చి రొట్ట విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు సేవా కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి దీప. సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కళాకారుడుకి ఆర్థిక సహకారం



**గూడూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇందూరు గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు వినోద్ ఇటీవల రైలు ప్రమాదంలో కాలు కోల్పోల్పోవడంతో పందరి భజన కళాకారులు రూ. 1.25 లక్షలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో వినోద్ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పందరి భజన కళాకారులు టీవీ కృష్ణ దాసు పెంచల దాసు పెంచల్ రెడ్డి, జి.ప్రభాకర్, పి.శ్రీకాంత్, లక్ష్మయ్య, యానదయ్య, మురళి, పెంచలయ్య, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## రైతులు పెరటి తోటల పెంపకంపై ఆశక్తి చూపాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రైతులు పెరటి తోటల పెంపకంపై ఆసక్తిని పెంపొందించు కోవాలని జిల్లా ఏడిఏ ఉమా తెలియజేశారు. వెదురుకుప్పం మండలం మారేపల్లి గ్రామంలో బుధవారం పెరటి తోటల పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారిని వనిత అధ్యక్షతన జరిగింది.కార్యక్రమంలో ఏడిఏ మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో కూరగాయల విత్తనాలను విత్తుకొని కూరగాయల పెంపకాన్ని చేపట్టాలని కోరారు. నానో యూరియా పై రైతులకుఅవగాహన కల్పించారు. కౌలు రైతులు కౌలు సర్టిఫికెట్లను తీసుకోవాలని సూచించారు. వరి, వేరుశనగ వంటి పంటలకు పంటల బీమా నమోదు చేసుకోవాలని రైతులకు వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వనరుల శాఖ ఈ డి ఏ నాగపద్మిని, మండల వ్యవసాయ అధికారిని వనిత, రైతులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** మండలంలోని లింగామనాయుడు పల్లి, రౌతు సూరమల గ్రామాలలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంఉ శ్రీ కాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పరిశ్రమల ఏర్పాటులో మరింత వేగం పెరిగిందని రాబోయే రోజులలో మరిన్ని పరిశ్రమలను తొట్టంబేడు ప్రాంతానికి తీసుకుని వచ్చి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

# ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

### బాబు షూరిటీ - మోసం గ్యారంటీలో ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైయస్ఆర్ సిపి గూడూరు నియోజకవర్గ సమన్వయ కర్త,స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ అన్నారు. బుధవారం చిట్టమూరు మండలం గుణపాటిపాలెంలో పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన చిట్టమూరు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో స్థానిక నాయకులు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా ప్రజలను నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. అక్రమ కేసులు,రౌడీ రాజకీయాలకు గూడూరును కేంద్రంగా మార్చేశారని ఆరోపించారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రు. 1500 ఇస్తామన్న హామీ కోసం రాష్ట్రాన్ని అమ్మేయాలన్న అచ్చెమనాయుడు వ్యాఖ్యలను ఖండించారు.





**కూటమి మోసాలను వివరిద్దాం:** వైకాపా అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో ప్రచార కార్యక్రమాన్ని,కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు,సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. పార్టీలో భేదాభిప్రాయాలు పక్కన పెట్టి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బద్దిగ వెంకట రమణయ్య, జడ్పిటిసి చిప్పల వెంకటయ్య, వైకాపా నాయకులు కామిరెడ్డి కస్తూరి రెడ్డి, అశ్విన్ రెడ్డి,మారంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,చిల్లకూరు కోదండ రామిరెడ్డి, దేవారెడ్డి సుధాకర్ రెడ్డి,ఎస్కె మస్తాన్,వేమాల సుబ్బయ్య, సుకుమార్‌రెడ్డి, గిరిరెడ్డి మారంరెడ్డి కృష్ణమోహన్ రెడ్డి,కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గొట్టికాటి రవీంద్రారెడ్డి, యల్లా చెంచుపుట్ట బాబు, పులి రమేష్, లోకేష్‌రెడ్డి, ఎంపిటిసిలు,సర్పంచ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్ కాలనీకి మౌళిక సదుపాయాలు కల్పించండి



**పలమనేరు మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కు చెందిన లక్ష్మీనగర్(లిటిల్ ఏంజిల్స్ స్కూల్ ఏరియా)కు మౌళిక సదుపాయములు లేకపోవడంతో అక్కడి వారు నానా అవస్థలు పడుతున్నారు. గత దశాబ్ద కాలం పైగా మురుగునీటి కాలువలు ఇప్పటికీ లేకపోవడంతో దాదాపు 25 ఇళ్ళ నుంచి బయటకు వస్తున్న మురుగునీరు వీధుల గుండా వస్తుండడంతో విధిలేక ఆ మార్గం లోనే ముక్కులు మూసుకొని తిరుగుతూ అనారోగ్యం పాలవుతున్నారు. ఎగుడు దిగుడు రోడ్లతో నిత్యం కుస్తీ పడుతున్నారు. కాస్త వర్షం కురిసినప్పుడు ఇంటి నుంచి బయటకు రావడం కష్టంగా ఉంటుందని బురదలో ప్రయాణించాలని కాలనీ వాసులు వాపోతున్నారు. పిల్లలు వీధులలో ఆడుకొనే పరిస్థితి లేదన్నారు. దీనికి తోడు పాములు, విష పురుగులు యధేచ్ఛగా ఇండ్లలో వచ్చేస్తుంటాయన్నారు. ఇంకనూ తమ కాలనీకి కొళాయి కనెక్షన్ లు,పైపు లైన్ లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కనుక ఇప్పటికైనా తమ కాలనీ వాసులకు మునిసిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు కలసి అత్యవసరంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ వాసులు విజయశేఖర్ రెడ్డి, ఆంజనేయులు, ఏ.ఆర్.కుమార్, సెంథిల్ కుమార్, వెంకటాచలం,హరి ప్రసాద్, ధనంజయులు, జిలానీ, కస్తూరి, చంద్రారెడ్డి, జయ కుమార్, సుబ్రమణ్యం, శివమోహన్, బాలసుబ్రమణ్యం, సుధాకర్ ,మాధవ్, వాసుమూర్తి తదితరులు అధికారులను కోరుతున్నారు.

## సుపరిపాలన కార్యక్రమంలో ప్రజా సమస్యలు పరిష్కారం



**ఏర్పేడు మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఏర్పేడు మండల, గుడిమల్లం పెనుమల్లం గ్రామాలు లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమము నిర్వహిం చారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, పేరం ధనంజయులు నాయుడు, శివశంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, బత్తల గిరినాయుడు, బాబునాయుడు, సూరినాయుడు, సుధాకర్ రెడ్డి, క్రిష్ణప్ప మొదలియార్, సీతాపతి ఆచారి, టి.శేఖర్ , పద్మనాభం నాయుడు, రాజశేఖర్ నాయుడు, సురేష్ నాయుడు, నవీన్, ఎం. రాజ, మురళి, సుధాకర్, బి. వెంకటేష్, బాలయ్య, ధనంజయులు, దినకర్ చంద్రశేఖర్, సారధి, చంద్రమౌళి, మునికృష్ణయ్య, జాఫర్, డాక్టర్ మునెయ్య, హంస, కృష్ణవేణి, గణేష్ నాయుడు, మురళి, చలపతి నాయుడు, మనోహర్ నాయుడు, జయప్రకాష్ నారాయణ, బాలకృష్ణ, బాలాజీ,రాజగోపాల్, మునేశ్వర్, సత్యం, ఉమాశంకర్, జి. సుబ్బు యాదవ్, సుధాకర్ నాయుడు, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, గుడిమల్లం, పెనుమల్లం పంచాయతి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి నుండి కువైట్‌కు అంతర్జాతీయ విమాన సర్వీసులు నడపాలి

### -ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓతో ఎంపీ గురుమూర్తి భేటి



**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి విమానాశ్రయం నుండి కువైట్‌కు అంతర్జాతీయ విమాన సర్వీసులు ప్రారంభానికి సంబంధించి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సీఈఓ శ్రీ అలోక్ సింగ్‌తో ఎంపీ మద్దిల గురుమూర్తి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, తిరుపతి విమానాశ్రయం యొక్క వ్యూహాత్మక ప్రాధాన్యతను, అలాగే రాయలసీమ ప్రాంతం నుండి గల్ఫ్ దేశాలలో వలస కార్మికులు ఎక్కువగా ఉండటం గురించి ఆయనకి వివరించారు. తిరుపతి నుండి నేరుగా కువైట్‌కి వెళ్లే విమానం నడిపితే గల్ఫ్ వలసదారులకు ఎంతో ఉపశమనం లభిస్తుందని, దీనివల్ల ప్రయాణ సమయం, ఖర్చు తగ్గుతాయని ఆయనకి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఈ విజ్ఞప్తికి శ్రీ అలోక్ సింగ్ సానుకూలంగా స్పందించారని ఎంపీ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గూడూరు, మేజర్‌న్యూస్ :** కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు సౌజన్యంతో గూడూరు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల డాక్టర్ సి ఆర్ రెడ్డి భవనము నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం క్లబ్ అధ్యక్షులు అక్కన రమణయ్య ఆధ్వర్యంలో నిర్వహించన ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ జి సంఘమిత్ర మాట్లాడుతూ నరాల సమస్యలపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ మోహన్ సాయి రూప మాట్లాడుతూ ఆడవాళ్లు సంవత్సరానికి ఒకసారి అన్ని రకాల టెస్టులు తప్పక చేయించుకోవాలని తెలిపారు. తదుపరి రోగులకు అందరికీ పరీక్షించి, డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అన్ని విభాగాలలో ఉచిత మందులను కిమ్స్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఇచ్చారు. క్యాంప్ చైర్మన్ లయన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి పేదల కోసం ఇలాంటి మెడికల్ క్యాంప్స్ లయన్స్ క్లబ్ ద్వారా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రముఖులు డాక్టర్ చంద్రహాస్, మధురమేటి రమణయ్య, మల్లెమాల, రూపేష్ రెడ్డి, ఆర్ రవిచంద్ర, వీరేంద్రనాథ్, అడ్వకేట్ రజనీకాంత్ రెడ్డి, డాక్టర్ సుగుణమ్మ, కిమ్స్ హాస్పిటల్ పిఆర్ఓ నవీన్ విజయకుమార్ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, రోగులు, హాజరై పరీక్షలు నిర్వహించుకుని ఉచిత మందులను తీసుకోవడం జరిగినది.

**ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LTD.**
(A Govt. of Andhra Pradesh Undertaking) O/o Zonal Office, APIIC Ltd., Padmavathi Nilayam, 7th floor, Room No.701 to 710, Tiruchanur- 517 503 email : zm.tir.apiic@nic.in. Cell : 9848933879

**'e' PROCUREMENT TENDER NOTICE**
**Tender Notice No.08 & 09/ZM-TPT/APIIC/2025-26 Dated: 23.07.2025**
Zonal Manager, APIIC Limited, Tirupati invites bids for the following works:

**08. Name of the work :** Repairs and Maintenance of Roads (CC Road) at Auto Nagar-Tirupati, Renigunta Mandal, Tirupati District Under IALA for the year 2025-26. **ECV: 31,52,324.00**
**09. Name of the work :** Construction of Extension Storm Water Drains at JDR Gardens, EMC-II Tirupati, Vikruthamala Village, Yerpedu Mandal, Tirupati District, **ECV: 4,93,178.00**
**Bid download starts Date : 24.07.2025 at 03.00 PM. Last date for submission of Bids : 06.08.2025 upto 03.30 PM.** The details of tender notice and bid documents can be downloaded from website www.apeprocurement.gov.in

**Sd/- ZONAL MANAGER, APIIC LTD., TIRUPATI**

# జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌ను విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ దేశం మొత్తం మీద 31 అసెంబ్లీలు ఉన్నాయి ప్రతి అసెంబ్లీలో కూడా వివిధ రకాల కమిటీలు ఉంటాయన్నారు. పార్లమెంటు స్పీకర్ నూతన ఒరవడి తీసుకుని రావడం జరిగిందన్నారు. ఈ కమిటీలలో మహిళా కమిటీలు కూడా ఉంటాయి ఈ కమిటీల ద్వారా అనేక సమస్యలపై చర్చలు జరుగుతుంటాయి అన్నారు. ప్రతి సమస్యను స్పీకర్ డిప్యూటీ, స్పీకర్ పరిష్కరించాలంటే కష్టమైన పని అని అసెంబ్లీలో వివిధ రకాల కమిటీలు ఉంటాయని ఒక కమిటీ ఒక్కక్క విషయం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే మహిళ సాధికారతకు సంబంధించిన ఒక కమిటీ కూడా ఉందని ఆ కమిటీలలో వారు సమస్యలపై చర్చించి అసెంబ్లీకి వారి తరపునుంచి చర్చ విధానాలను తెలియజేయడం, పరిష్కారం మార్గాలను అన్వేషించి స్పీకర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీలో చర్చించిన అంశను కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. న్యాయపరమైన వంటి సమస్యలపై ప్రభుత్వం ద్వారా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. లోకసభ స్పీకర్ ప్రతి లోకసభలో కూడా ప్రతి సమస్యపై కూడా ఒక ప్రత్యేకమైన చర్చఉండాలని ఆ రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల వాళ్ళు కూడా భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఆ కమిటీ ద్వారా చర్చ జరిగిన తర్వాత తీసుకున్న నిర్ణయాలు సరైనవి అయితే రాష్ట్ర అభివృద్ధికి సరైన నిర్ణయం చేయడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

అసెంబ్లీలో వారం రోజులు పాటు చర్చలు కాకుండా సంవత్సరానికి 60 రోజులు చర్చలు జరిగేలా జరగాలని 60 రోజులు కూడా రాష్ట్రానికి సంబంధించిన సమస్యలు పరిష్కారం జరిగేలా ఉండాలని లోకసభ స్పీకర్ తెలిపారు అని అన్నారు. బాంబేలో ఈ మధ్యకాలంలో ఎస్టిమేట్ కమిటీ అలాగే ఎస్సీ ఎస్టీలకు సంబంధించి సమావేశం కూడా జరిగిందని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మహిళలకు సంబంధించిన కమిటీ ఏర్పాటు చేసే అవకాశం రావడం జరిగిందని తెలిపారు. మహిళా సాధికారత కమిటీలు తిరుపతి జిల్లాలో సెప్టెంబర్ 14, 15 తేదీలలో మహిళా సాధికారత సంబంధించిన సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కమిటీకి ప్రతి రాష్ట్రాన్ని కూడా ఐదు ఆరు మంది సభ్యులు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. వీరందరూ కూడా రెండు రోజులు వారి సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించి ఆ రిపోర్టుని పార్లమెంట్, అసెంబ్లీ ద్వారా గాని చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే తిరుపతి జిల్లాలో వేదికగా మహిళా సాధికారత సంబంధించిన కాన్ఫరెన్స్ నిర్వహించడం అదృష్టంగా భావించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం అనంతరం కాన్ఫరెన్స్‌కు హాజరైన వారికి శ్రీకాళహస్తి దైవ దర్శనం, శ్రీసిటీ, శ్రీహరికోట వంటి ప్రదేశాలలో సందర్శించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన కార్యక్రమాలు కూడా నిర్వహణ కూడా అదే రోజు ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటి స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, దేశ ప్రధానులు మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. మహిళల విష యంలో డ్వాక్రా వ్యవస్థ దేశ స్థాయిలో ఉన్నప్పటికీ మన రాష్ట్రంలో ఉన్నంత మహిళాభ్యుదయం ఇంకెక్కడా లేదని తెలిపారు. మహిళా సాధికారత కమిటీలు పార్లమెంట్‌లో 31 మంది ఉంటారని అలాగే ఒక రాష్ట్రానికి 6 మంది వరకు కమిటీ మెంబర్లు ఉంటారని, మన రాష్ట్రంలో ఈ సమావేశం నిర్వహించాలని అనుకున్నప్పుడు ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సూచించారని తెలిపారు. ఈ సమావేశం తిరుపతిలో సెప్టెంబర్ 14, 15 తేదీలలో నిర్వహించడం జరగనున్న దని మొదటిగా దైవ దర్శనాలతో మొదలై 14న ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని సమావేశం అనంతరం కమిటీ వారికి చంద్రగిరి కోటలో సౌండ్ అండ్ లైట్‌షో ప్రదర్శనకు చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని, అలాగే 15 వ తేది శ్రీకాళహస్తి ప్రసస్తిని, కళంకారీ కళల ప్రశస్తిని కూడా తెలియజేసేలా ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి శాసన సభ్యులు చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి జిల్లా కలెక్టర్, నగరపాలక కమీషనర్, ఇతర జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు. జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 14, 15 తేదీలలో జరిగే జాతీయ మహిళా సాధికారత కాన్ఫరెన్స్‌కు లైజన్ ఆఫీసర్‌ల ఏర్పాటు, భద్రత, వసతి, సమావేశ వేదిక సంబందించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా 34మండలాలు 7మున్సిపాలిటీలు, నాలుగు రెవెన్యూ డివిజన్ల కలిగి ఉందని స్పీకర్‌కు తెలియజేశారు. జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్‌కు సంభందించిన ఆజెండ్‌ను సంబంధిత అధికా రులతో కలిసి తయారు చేశామన్నారు. కాన్ఫరెన్స్‌కు సమావేశ మయ్యే అతిథులకు వెంకటేశ్వర స్వామివారి దర్శనం, సమావేశ వేదిక, అకామిడేషన్, బోజన వసతి, రవాణా, భద్రత ఏర్పాట్లపై ప్రణాళిక బద్ధంగా ప్లాన్ చేయడం జరిగిందని తెలిపారు. 14, 15 తేదీలలో రెండు రోజులు కాన్ఫెరెన్స్ ఉందని వివిధ హొటల్‌లలో అధితుల కు బస ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని ప్రదేశాలలో భద్రతా కట్టుదిట్టంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని, కాన్ఫెరెన్స్‌కు లైజన్ అధికారులను ఏర్పాటు చేస్తామన్నారు. రెండు రోజుల కాన్ఫెరెన్స్ అనంతరం 16వ తేదీన అతిధులు శ్రీసిటీ, శ్రీహరికోట తదితర ప్రాంతాలలో పర్యటించేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, డిఆర్ఓ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరు పేట, ఎల్ఎల్ఎలు ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుదీర్ రెడ్డి, నెలవెల విజయశ్రీ, గూడూరు సబ్‌కలెక్టర్ రాఘు వేంద్ర మీనా, తిరపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట ఆర్‌డిఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి, అడిషినల్ ఎస్.పి. రవిమనోహరాచారి, శాప్ చైర్మన్ రవినాయుడు, గ్రీన్‌అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం, హస్తకళాకార్పోరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సంస్కృత వర్సిటీని సందర్శించిన కేంద్ర అధికార భాష డీడీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వ హోం మంత్రిత్వశాఖ బెంగుళూరు ప్రాంతీయ కార్యాలయ అధికార భాషా విభాగం డిప్యూటీ డైరెక్టర్ అనిర్బన్ కుమార్ బిశ్వాస్ బుధవారం సందర్శించారు. వర్సిటీలోని రాజభాష విభాగాన్ని పరిశీలించిన అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తితో పాటు అధికారుల బృందంతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 351 ప్రకారం, పరిపాలనా పని సమర్ధవంతంగా జరగాలని, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీ, ద్విభాషలలో ఉండాలని, కంఠస్థ 2.0 ఆధారంగా అనువాద సాఫ్ట్వేర్ వినియోగించాలని సూచించారు.



అనంతరం వర్సిటీ ఆర్థిక, స్థాపన విభాగంలోని పరిపాలనా పత్రాలను బృందం తనీఖీ చేసింది. అనంతరం పర్యటనకు విచ్చేసి బృందాన్ని వర్సిటీ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బోట్లు రిజిస్ట్రేషన్ పేరుతో మత్స్యకారుల నుంచి అధికంగా వసూళ్లు

**వాకాడు, మేజర్‌న్యూస్:** సాధారణంగా మత్స్యకారుల బోట్లు రిజిస్ట్రేషన్ మూడేళ్లకు ఒక సారి నామమాత్రపు రుసుంతో ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయాలి. కాని ఈ సారి 'మత్స్యశాఖ అధికారులు దానికి బిన్నంగా బోట్లు' రిజిస్ట్రేషన్ పేరుతో అధిక వసూళ్ళకు పాల్పడుతున్నట్లు మత్స్యకారులు ఆరోపణలు చేస్తున్నారు. బుధవారం వాకాడు మండలంలోని మత్స్యకార గ్రామాలో విచారించగా బోట్లు రిజిస్ట్రేషన్ పేరుతో తమ నుంచి అధిక మొత్తంలో అధికారులు వసూళ్లు చేస్తున్నారని మత్స్యకారులు వాపోవడం కనిపించిం. వారి నుంచి వివరాలు పరిశీలించగా సాధారణంగా సముద్రంపై వేట చేసే మత్స్యకారుల బోట్లు ప్రతి ఏడా కొత్త, పాత బోట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అందుకు గతంలో నామమాత్రపు రుసుం కింద ఏడాకి రూ.55లు చెల్లిస్తే బోటు' రిజిస్ట్రేషన్ అయ్యేదన్నారు. కాని ఈసారి 'ఎప్పుడ లేని విధంగా ఒక్కో బోటుకు రూ.1000లు చెల్లించాలంటూ అధికారులు డిమాండ్ చేస్తున్నట్లు మత్స్యకారుల నుంచి తెలిసిం. ఇలా ఒక్క వాకాడు మండలమే కాకుండా చిల్లకూరు, కోట, తడ, సూళ్లూరు పేట మండలాల్లో దాదాపు 1050–"బోట్లు ఉన్నాయి. దాదాపు రూ.10లక్షలకు పైగా అధికారులు అధనపు వసూళ్ళకు పాల్పడుతు న్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై గతంలో పనిచేసిన జిల్లా మత్స్య శాఖ జైదీ. నాగారాజును వివరణ కోరగా బోట్లు రిజిస్ట్రేషన్ పేరుతో అధిక మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఒక్కో బోట్లుకు ఏడాకి రూ.55లు మాత్రమే చెల్లించాలన్నారు. సకాలంలో రిజిస్ట్రేషన్ చేసుకోని బోట్లు మాత్రం అపరాధ రుసుం కింద రూ. 10 లు అధనంగా చెల్లించాలన్నారు. అలాగే మూడు సంవత్సరాలకు కపి ఒకే సారి బోట్లు రిజిస్ట్రేషన్ చేసుకునే మత్స్యకారులు కేవలం రూ. 165 లు మాత్రమే చ్లెంచాలన్నారు. ఎవ్వరికి ఒక్క రూపాయ కూడా అధనంగా ఇవ్వాల్సిన అవసరంలేదన్నారు.

## అన్నంలో వానపాము ప్రత్యక్షం

### ఎస్వీయూ డీ-మెస్‌లో వెలుగుచూసిన ఘటన... ఆవేదనతో మండిపడుతున్న విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో డీ-మెస్‌లో బుధవారం రాత్రి విద్యార్థులకు వడ్డించిన భోజనంలో వానపాము ప్రత్యక్షమైంది. దీంతో



విద్యార్థులకు షాక్కు గురయ్యారు. సుమారు 200మందికిపైగా పీజీ విద్యార్థులు ప్రతి రోజు డీ మెస్లో ఆహారాన్ని స్వీకరిస్తారు. వీరంతా బుధవారం రాత్రి తమ సొంత డబ్బులతో హోటళ్లలో భోజనాలను చేసినట్లు తెలుస్తోంది. అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయని విద్యార్థులు వాపోతున్నారు. అధికారులు సమాచారం అందించినా విచారణ జరుపుతామంటూ దాటవేత దోరణితో వ్యవహరించడం దారుణమని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. వర్సిటీ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ పలుమార్లు వర్సిటీలోని మహిళా వసతిగృహాలలో భోజనంలో జెర్రి వంటి పురుగులు తారసపడ్డా తగిన చర్యలు తీసుకోకుండా అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. వందల మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నాసిరకం భోజనాలను అందించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

### పనులు పూర్తి చేసిన చోట బిల్లులు ఎందుకు అప్లోడ్ చేయలేదు
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయం నుండి గోకులం షెడ్ల నిర్మాణం పశు సంవర్ధక, ఎన్ఆర్ఈజీఎస్ శాఖల ఏపీవో, ఏపీడీలతో క్షేత్రసాయి సిబ్బంది పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వారం వారం గోకులం షెడ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో ఏన్ని పనులు ఆమోదించడం జరిగింది, ఎన్ని పనులు పూర్తి చేసాము, బిల్లులు జనరేటర్ అయిందా లేదా, పశువుల షెడ్ల గోడల నిర్మాణం ఎంతవరకు వచ్చాయో తెలియజేయాలన్నారు. మార్కింగ్ చేసిన చోట పనులను వెంటనే ప్రారంభించాలని నాలుగు స్టేజీల్లో బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఎం.బుక్ రికార్డు చేసి బిల్లులు అప్లోడ్ చేయాలని నిధుల కొరత లేదని పాడి రైతులకు ఈ విషయంపై అవగాహన పెంచి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనిచేయాలన్నారు.గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు ఏపీఓలు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేసే విషయంలో కృషి చేయాలని ఆదేశించారు. 700 గ్రామ పంచాయతీలలో 635 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారని ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్లు నివేదికలు సమర్పించాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2,795 పనులకు 62.93 కోట్ల నిధులతో 1,588 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి గాను యాదమరి మండలానికి గాను 4.32 కోట్ల నిధులతో 190 గోకులం షెడ్లు మంజూరయినవని, గుడిపల్లె మండలానికి గాను 2.87 కోట్ల నిధులతో 125 గోకులం షెడ్లు మంజూరయినవని, కుప్పం మండలానికి గాను 5.69 కోట్ల నిధులతో 248 గోకులం షెడ్లు మంజూరయినవని, శాంతిపురం మండలానికి గాను 2.99కోట్ల నిధులతో 130 గోకులం షెడ్లు మంజూరయినవని తెలిపారు.

# చెత్త రాజకీయాలు మా చేతకాదు... చెప్పిందే చేసి చూపిస్తాను

**ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధికి అంకితం**

**రాజమ్మా నీకు ఇల్లు కట్టిస్తా**

**సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** చెత్త రాజకీయాలకు తమ కూటమి ప్రభుత్వం దూరంగా ఉంటుందని మేము చెప్పిందే రాష్ట్ర ప్రజలకు చేసి చూపిస్తామని చేసిందే చెబుతామని చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ తెలిపారు. బుధవారం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 31, 32, 33, 34 డివిజన్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.






ఈ కార్యక్రమంలో ముందుగా 31డివిజన్లో ఇంటింటా సంక్షేమ కరపత్రాలను అందించి డివిజన్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 32వ డివిజన్‌లో స్థానిక వినాయకగుడి వద్ద నియోజకవర్గ ఎమ్మెల్యేకు 32వ డివిజన్ టిడిపి నాయకురాలు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సన్మానించారు. అలాగే 32వ డివిజన్లో స్థానిక టిడిపి నాయకులు సైతం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం 32వ డివిజన్ నందు ఇంటింటి గురజాల కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకురాలు హేమావతి నివాసంలో తనకు ఇల్లు కావాలని సుమారు 98సంవత్సరాల వృద్ధురాలు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్‌ను అడగడంతో రాజమ్మా.. నీకు ఇల్లు కట్టిస్తా. మూడు నెలల తర్వాత ప్రారంభోత్సవానికి నేనే వస్తా. కాలనీలో రోడ్లు.. కాలువలు అన్ని కట్టిస్తాం. నీకు పింఛనువస్తుంది కదా... అంటూ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రాంనగర్ కాలనీకి చెందిన రాజమ్మతో ఆప్యాయంగా మాట్లాడి ఆర్థిక సహాయం అందించారు. అలాగే గంగాకాలనీలో స్థలం ఉందని ఇల్లు కట్టుకోవాలని కోరగా ఎమ్మెల్యే స్పందించి కట్టిస్తానన్నారు. 33 34 డివిజన్లో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దుకాణదారులను పలకరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు లబ్ధిదారులకు సొంత నిధులతో టీస్టాల్ స్టాండ్ అందించారు. ఎమ్మెల్యే స్వయంగా టీ తయారు చేసి అందించారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 90శాతం మేర అమలు చేసినట్లు చెప్పారు. ఆగస్టు నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నట్లు





చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలు ఎంతో సంతోషంగా.. సంతృప్తికరంగా ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. తమ కోట మీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ తమ ఉనికిని కాపాడుకోవడం కోసం నీచరాజకీయాలకు పాల్పడుతోందని మరో సారి అధికారంలోకి రావడం కోసం చేస్తున్న రాద్ధాంతాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, వారు అధికారంలోకి రావడం కలగానే మిగలడం తప్పదన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కాజూరు బాలాజీ, రావూరి ఈశ్వరరావు, 32వ డివిజన్ టిడిపి నాయకురాలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఎన్ హేమావతి. 31 డివిజన్ ఇంచార్జ్ కోలా కిరణ్ కుమార్, 32వ డివిజన్ ఇంచార్జ్ బెల్లం సతీష్, క్లస్టర్ ఇంచార్జ్ వరదరాజులు, డివిజన్ ఇన్చార్జిలు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, కమిటీల సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




'ప్రైవేటు'లో ఫీజుల దందా

# భలే రా'బడి'

**ప్రత్యేక సిలబస్ పేరుతో పుస్తకాల మోత**

**ఒలంపియాడ్, ఈ-టెక్నో పేరుతో దోపిడీ**

**ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్య వ్యాపారంగా మారిపోయింది. పేద, మధ్య తరగతి వారు చదువు 'కొన'లేని పరిస్థితి ఏర్పడింది. పిల్లలకు నాణ్యమైన చదువు కోసం చాలా మంది తల్లిదండ్రులు ప్రైవేటు బడులను ఆశ్రయిస్తున్నారు. ఒలంపియాడ్, ఈ-టెక్నో, ఐఐటీ తదితర పేర్లతో వారు రూ.వేలకు వేలు ఫీజు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. అన్నీ తెలిసినా... విద్యాశాఖ అధికారులు మాత్రం 'మామూలు'గా తీసుకుంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. నేడు చదువుపై అందరికీ ఆసక్తి పెరిగింది. తమలా కష్టాలు పడకూడదని నాలుగు అక్షరాలు నేర్పిస్తే వారికి మెరుగైన భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రుల ఆశ. తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించడానికి చాలా మంది తల్లిదండ్రులు ప్రైవేటు బడులను ఆశ్రయిస్తున్నారు. కార్పోరేటు విద్యా సంస్థలు తల్లిదండ్రుల ఆశలను 'క్యాష్' చేసుకుంటున్నాయి. అందుకే కార్పోరేటు బడుల్లో పదవ తరగతి పూర్తయ్యేలోగా సుమారు రూ.10లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. పేద, మధ్య తరగతి కుటుంబాల వారు రెక్కలు ముక్కలు చేసి కష్టపడి సంపాదించిన సొమ్మంతా పిల్లల చదువుకే చాలడం లేదు. చాలా మంది పిల్లల చదువు కోసం అప్పుల పాలై ఆస్తులు పోగొట్టుకుంటున్నారు. ఇదంతా కార్పోరేటు మాయ అని చెప్పవచ్చు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభించక పోవడం... ప్రైవేటు బడుల్లో ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ అలసత్వం వహిచండం తోనే ఈ దుస్థితి ఏర్పడుతోంది.

**ఎల్ కేజీకే రూ.50వేలు...** తిరుపతి జిల్లా విద్యా సంస్థలకు పెట్టింది పేరు. తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, పుత్తూరు ప్రాంతాల్లో కార్పోరేటు విద్యా సంస్థల వారు తయ శాఖలను నిర్వహిస్తున్నారు. వీరి ప్రచార ఆర్భాటం చూసి ఇక్కడ నాణ్యమైన విద్య లభిస్తుందనే ఆశతో చాలా మంది ఈ బడుల్లో చేర్చుతున్నారు. ఈ బడుల్లో చేరాలంటే... పాఠశాల ఫీజుతో పాటు పుస్తకాలు, యూనిఫాం, టై, బెల్ట్, బ్యాడ్జి అలాగే బిల్డింగ్ ఫండ్, రిజిస్ట్రేషన్, అడ్మిషన్, రవాణా ఫీజు ఇలా ఎన్నో రకాల ఫీజులు చెల్లించాల్సివస్తోంది. ఇవన్నీ లెక్కిస్తే ఎల్ కేజీకే రూ.50వేలు దాకా ఖర్చు అవుతోంది. పాఠశాల స్థాయిని బట్టి ఫీజులు ఉంటున్నాయి. కొన్ని కార్పోరేటు బడుల్లో పదవతరగతికి ఫీజు, పుస్తకాలు, రవాణా, యూనిఫాం అన్నీ కలిపితే రూ.1.10లక్షలు దాటుతోంది. విచిత్రమేమిటంటే చాలా ప్రైవేటు, కార్పోరేటు బడులకు గుర్తింపు ఉండదు. అయినా దర్జాగా తరగతులు నిర్వహిస్తారు. ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తారు.

**రకరకాల పేర్లతో...** ప్రైవేటు, కార్పేరేటు విద్యా సంస్థల నిర్వాహకులు ఫీజుల వసూళ్లకు రకరకాల పేర్లు వాడతారు. ఒలంపియాడ్, ఈ-టెక్నో, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఐఐటీ...ఇలా రకరకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తున్నారు. పెద్ద మొత్తంలో ఫీజులు గుంజుతున్నారు. పాఠ్య పుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు సైతం తమ పాఠశాలలోనే కొనాలని ఆదేశిస్తున్నారు. ఆ బడిలో చదవాలంటే వారు చెప్పినట్లు చేయాల్సిందే. గత విద్యాసంవత్సరంతో పోల్చితే ప్రస్తుతం సగటున 25శాతానికి ఫీజు పెంచేశారు. పుస్తకాలు, యూనిఫాం ఇతర సామాగ్రి ధర కూడా ఇలానే పెంచారు. పాఠశాలలో చేరిన రోజే సగం ఫీజు, రవాణా ఛార్జీ చెల్లించాలని నిబంధన విధిస్తున్నారు.

**ఒక్కో బడిలో ఒక్కో సిలబస్...** విద్యాశాఖ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలలో ఒకేరకమైన పాఠ్యాంశాలు బోధించాలి. విద్యాహక్కు చట్టం కూడా ఇదే చెబుతోంది. అయితే కార్పోరేటు విద్యా సంస్థల వారు ఈ నిబంధన తుంగలో తొక్కుతున్నారు. వారు సప'రేటు' సిలబస్ అమలు చేస్తున్నారు. ఈ సిలబస్‌కు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా దొరకవని.. వీటితో పాటు నోటు పుస్తకాలు కూడా తమ వద్దే కొనే విధంగా హుకుం జారీ చేస్తున్నారు. విధిలేని పరిస్థితిలో రూ.వేలకు వేలు వెచ్చించి పుస్తకాలు వారి బడిలోనే కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇవే పుస్తకాలు పూర్వ విద్యార్థుల నుంచి తీసుకుంటామని వేడుకున్నా అనుమతించడం లేదు. తప్పకుండా కొత్త పుస్తకాలు కొనుగోలు చేయిస్తున్నారు.

**నిబంధనలకు పాతర...** కార్పోరేటు, ప్రైవేటు విద్యా సంస్థలు నిబంధనలకు పాతర వేస్తున్నాయి. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రైవేటు, కార్పోరేటు పాఠశాల నిర్వహణ, ఫీజులకు సంబంధించి ప్రభుత్వం జీవోనంబరు:91 జారీ చేసింది. ఈ జీవో ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో ఫీజుల నియంత్రణ కమిటీ (డీఎఫ్ ఆర్ సీ)లను నియమించాలి. పాఠశాల గవర్నింగ్ బాడీ ప్రతిపాదించిన ఫీజులను డీఎఫ్ఆర్ సీ పరిశీలించి తుది నిర్ణయం తీసుకోవాలి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గరిష్టంగా రూ.24 వేలు, ఉన్నత పాఠశాలల్లో రూ.30వేలకు మించి ఫీజులు వసూలు చేయకూడదు. విద్యా హక్కు చట్ట ప్రకారం కేపిటేషన్ ఫీజు, డొనేషన్లు వసూలు చేయడానికి వీలు లేదు. ఇలా వసూలు చేస్తే అంతకు పది రెట్లు పాఠశాల యాజమాన్యానికి జరిమానా విధించే అధికారం సంబంధిత అధికారులకు ఉంటుంది. పాఠశాల ప్రాంగణంలో పుస్తకాలు, ఇతరత్రా సామాగ్రి విక్రయించకూడదనే నిబంధన ఉంది. ఇక విద్యా హక్కు చట్ట ప్రకారం ప్రతి తరగతిలో 25శాతం మందికి ఉచితంగా ప్రవేశం కల్పించాలి. కానీ ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదు. వీటిని అమలు చేయాల్సిన అధికారులు ఫీజుల దందాను 'మామూలు'గా తీసుకుంటున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కయుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామిని ఏపీ





అసెంబ్లీస్పీకర్ అయ్యన్న పాత్రుడు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా డ్రమ్స్ శివమణి కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. సినీ నిర్మాత సునీల్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ జనరల్ సెక్రటరీ శ్రీధర్‌లు కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారికి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అంంచగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి శ్రీవారి శేష వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను ఆశీర్వంచి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపే శక్తిని సీఎం చంద్రబాబుకు ఇవ్వాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయం వెలుపల శివమణి మాట్లాడుతూ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. శ్రీధర్ మాట్లాడుతూ తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ సినిమా విడుదల అయితే అ మాకు దీపావళి పండుగని హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని కోరుకున్నట్లు తెలిపారు.



## వెంకటగిరి గడ్డపై... క్రికెటర్ వృద్ధిమాన్ సాహా - 35 బాల్స్‌లో సెంచరీ



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలోని క్రీడా ప్రాంగణంలో 47వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ క్రికెట్ , బ్రిడ్జ్ టోర్నమెంట్స్ జరుగుతోంది.ఇందులో భాగంగా ప్రముఖ క్రికెట్ ఆటగాడు వృద్ధిమాన్ సాహ వెస్ట్బెంగాల్ స్టేట్ టీమ్ తరపున ఆడేందుకు విచ్చేశాడు.వెంకటగిరి గడ్డపై తారకరామ క్రీడా ప్రాంగణంలో ఈరోజు ఉత్తరప్రదేశ్తో జరిగిన ఆటలో 35 బాల్స్ సెంచరీకొట్టి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం వృద్ధిమాన్తో సెల్ఫీలకోసం క్రికెట్ అభిమానులు ఎగబడ్డారు.



## వెంకటగిరిలో బైక్ దగ్ధం

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో మంగళవారం అర్ధరాత్రి గొల్లపాలెం నందు అజీజ్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం కాలిపోయింది.ఇది ప్రమాదవశాత్తు కాలిందా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేసారా అనేది పోలీస్ విచారణలో తెలియాల్సింది ఉంది.ఈ సంఘటన పై వాహనదారుడు విచారం వ్యక్తం చేసాడు. ఈ వీధిలో తరుచుగా పెట్రోల్ దొంగతనాలు సైతం ఎక్కువగా జరుగుతున్నాయి.గతంలో వాహన భాగాలు సైతం దొంగలించబడ్డాయి. పక్కనే ఉన్న పోలిశెట్టి గుంటపై యువకులు తరచు మద్యం సేవించడం లాంటి అసాంఘిక పనులు జరుగుతున్నాయి. ఇకనైనా పోలీస్ లు ఈ ప్రాంతంలో గస్తి పెంచాలని పలువురు కోరుతున్నారు.

## కె.పి.మిట్ట గ్రామంలో షాదీమహాల్ నిర్మాణ స్థల పరిశీలన



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మఠం పంచాయతీ పరిధిలోని కె.పి. మిట్ట గ్రామంలో షాదీమహల్ నిర్మించవలనెనని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను గ్రామస్తులు కోరి ఉన్నందున, దీనిపై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కె.పి. మిట్ట గ్రామంలో గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో ఏ పీ ఆర్ కుమార్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. పరిశీలించి దీనిపై అంచనా నివేదికలు తయారు చేసి ఉన్నత అధికారులకు పంపడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ షాదీమహల్ నిర్మాణము వలన చుట్టు పక్కల గ్రామాల వారికి ఉపయోగముగా ఉంటుందని తెలిపారు. కావున ఈ షాదీమహల్ నిర్మాణమును అధునాతన పద్ధతిలో నిర్మించుటకు అంచనాలు తయారు చేసి సమర్పించవలెనని గ్రామస్తులు ఎంపీడీవోను కోరారు. అలాగే గ్రామంలో ఎగువ ప్రాంతములో ఉన్న వారికి సక్రమముగా త్రాగునీరు సరఫరా కావడము లేదని, కావున నూతనముగా బోరు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచ్ మురళి, జయపాల్, నూరుల్లా, చాంద్ బాషా, యారబ్, రసూల్, పంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి ప్రారంభం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్ కే ఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి 35 వ బెటాలియన్ ఆరంభించడమైనది. ఈ సందర్భంగా అధికారులు హాజరై విద్యార్థులను పరీక్షించి పది మంది అమ్మాయిలను జూనియర్ వింగ్ అని 15 మంది అబ్బాయిలను జూనియర్ డివిజన్‌గా ఎపింక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఉమాశంకర్ మాట్లాడుతూ పాఠశాల డెబ్బై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఎన్ సి సి ప్రారంభించడం వలన పిల్లల్లో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించే విధంగా ఈ చిత్తూరు 35 వ బెటాలియన్ తన శిక్షణ కొనసాగించాలని చెప్పారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు తారక రామ ఈ బ్యాచ్‌కు కేర్ టేకర్ అధికారిగా పనిచేస్తారు అని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులందరు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం



ఏర్పేడు మేజర్ న్యూస్ : మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని పాపానాయుడు పేట శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి పాపా నాయుడుపేట గ్రామస్తులు చుట్టుపక్కనున్నటువంటి పరిసర గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కళ్యాణ మహోత్సవం తిలకించి,ఆ దేవదేవుని కృపకు పాత్రులు అయినారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, కిష్టప్ప మొదలి, శంకర్ నాయుడు, సీతాపతి ఆచారి, బత్తయ్య, మునిరాజా, నాటంచంద్ర శేఖర్, నిడిగింటి ఈల్లయ్య, మెడ.పాండురంగయ్య, త్రివిక్రమ్ రావు, నాగరాజు రెడ్డి, ఆలయ పూజారి రాజశేఖర్, శివ వారి ఆధ్వర్యంలో జరిగింది.

## రేపు జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** టీటీడీ ఆధ్వర్యంలో నడస్తున్న శ్రీపద్మావతి జూనియర్ కళాశాల, శ్రీవెంకటేశ్వర జూనియర్ జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఈ నెల 25 శుక్రవారం నుంచి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు టీటీడీ విద్యాశాఖాధికారి వెంకట సునీల్ తెలిపారు. జూన్ 6 నుంచి 3 విడతలగా కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు పోను, ఈనెల 25 నుంచి రెండు రోజులు పాటు మిగిలిన సీట్లను మెరిట్ ప్రాతిపదికన కేటాయించనున్నట్లు వెల్లడించారు. 25వ తేదీ ఉదయం 8 నుంచి 1 గంట వరకు పదిలో బొంబాయి శాతం పైన మార్కులు సాధించిన విద్యార్థులకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు 550 మార్కుల లోపు విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామన్నారు. అలాగే 26వ తేదీ ఉదయం 8 గంటల నుంచి ఒంటిగంట వరకు పదిలో 450 మార్కుల లోపు విద్యార్థులకు సీట్లు కేటా ఇస్తామన్నారు.

## రోడ్డు విస్తరణ పేరుతో నిరాశ్రయులను చేస్తున్నారు: బాధిత కుటుంబాల ఆరోపణ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రోడ్డు విస్తరణ పేరుతో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తమను నిరాశ్రయులను చేస్తున్నారని స్థానిక కట్టమంచి చెరువు కింద కాపురం ఉన్న ఎస్. అమ్ములు అనే బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు అమ్ములు, ఆమె కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం విలేకరుల వద్ద తమ గోడును వెల్లబోసుకున్నారు. గత 45 సంవత్సరాల క్రితం కట్టమంచి పరిధిలోని గాండ్లపల్లి రెవెన్యూకు చెందిన రెండు సెంట్లు భూమిలో తమ కుటుంబం నివాసముంటు న్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తమకు 1993 వ సంవత్సరం సెప్టెంబర్ 30 వ తేదీన అప్పటి చిత్తూరు మండల తహసీల్దారు పట్టాను సైతం మంజూరు చేశారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో బతుకుదెరువు కోసం తమ పిల్లలు చిత్తూరు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో బాడుగ ఇళ్లల్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు తమ గోడును పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమ ఆధీనంలోని రెండు సెంట్ల ఇంటి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గతంలో తహసిల్దార్ మంజూరు చేసిన తమ ఇంటి స్థలానికి ఇప్పటికే పలుమార్లు పన్నులను సైతం చెల్లించామని, అయితే మున్సిపల్ అధికారులు మాత్రం తమ ఇంటికి ఎదురుగా రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకొని, తమ ఇంటి స్థలాలను వారికి కేటాయించేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వాస్తవంగా తమ ఇంటి స్థలం రోడ్డు విస్తరణలో పోతే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే తమ ఇంటి స్థలాన్ని ఇతరులకు కట్టబెట్టాలని చూస్తే మాత్రం సమ్మతించబోమని స్పష్టం చేశారు. ఆరోగ్యం సరిగా లేని తమ ఇంటి పెద్దను సైతం, తమ ఇంటి నుంచి బయటకు పంపి మున్సిపల్ అధికారులు దౌర్జన్యంగా స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు చూస్తున్నారని ఆరోపించారు. ఎటువంటి ప్రత్యామ్నాయాలు చూపకుండానే కూలినాలి చేసుకుని జీవిస్తున్న నిరుపేదలమైన తమను ఉన్నఫళంగా ఖాళీ చేయాలని చెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ విషయంలో చిత్తూరు ఎమ్మెల్యే తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ అధికారులు వివరణ ఇస్తూ సంబంధిత స్థలం కట్టమంచి చెరువుకు చెందినదని, గత 20 సంవత్సరాలుగా ఆ స్థలంలో ఎవరూ కాపురం లేనందున తాము స్వాధీనం చేసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. బాధితులకు తప్పకుండా ప్రత్యామ్నాయం చూపుతామని వారు ఆ సందర్భంగా హామీ ఇచ్చారు.





## మా భూమిలో రోడ్డు వేస్తే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటాం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చంద్రమాకులపల్లి పంచాయతీ ఒంటిమిట్ట గ్రామానికి చెందిన వెంకటరమణ కుమారుడు నరసింహులు(67) నరసింహులు కుమారుడు చంద్రశేఖర్(40) తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం విలేకరితో మాట్లాడుతూ నా వెనుక భూమి యజమాని అయినా ఒంటిమిట్ట వెంకటరమణ కుమారుడు రవి గతంలో మా ఇంటికి వచ్చి నీ పొలం ప్రక్కన ఉన్న గుట్ట వారింటి రోడ్డు వేసుకుంటాను నీకు ఒక లక్ష రూపాయలు మీ అన్నకు ఒక లక్ష రూపాయలు ఇస్తానని అడిగారని నేను ఇప్పటికే నీ పొలానికి రెండు వైపులా దారి ఉన్నదని ఈ దారి నీకెందుకు మేము ఇవ్వమన్నామని చెప్పామన్నారు అయితే మా మీద కక్ష సాధింపు చర్యగా గుట్ట ప్రభుత్వ భూమి అని ఆ గుట్టలో నుండి నాకు దారి కావాలని కలెక్టర్ కి అర్జీ ఇచ్చాడని ఆ విషయమై ఎంఆర్ ఓ నన్ను పిలవగా వెళ్లానని వీఆర్ఓ నీ పిలిసి ఈ విషయమై ఇరువురి సమక్షంలో నేను మాట్లాడుతూ గ్రామంలో పెద్దవారిని అందరినీ విచారించండి అతని పొలానికిరెండు వైపులా దారి ఉన్నది అన్నాను ఎం.ఆర్.ఓ ఊర్లో విచారించి ఏ విషయము తెలపమన్నారు తరువాత ఊర్లోకి వచ్చిన వీఆర్ ఓ సర్వేయర్ రోడ్లను పరిశీలించి ఎం ఆర్ ఓ కు ఏమి చెప్పారో మంగళవారం గుట్ట వైపు నుండి రోడ్డు వేయడానికి జెసిపి సహాయంతో ప్రయత్నిస్తుండగా నా కుమారుడు చంద్రశేఖర్ మా నాన్న వాళ్ళు వచ్చే వరకు ఉండండి అని





అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే ఈడ్చి పక్కకు వేశారని జెసిపి ముందుపెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని తర్వాత అధికారులు వెనుదిరిగారనిఅన్నారు అయితే గుట్ట వైపు నుండి ప్రభుత్వ భూమిలో కొంతవరకు రోడ్డు వేసిన తర్వాత మాది రిజిస్ట్రేషన్ భూమి కలదని ఆ భూమిలో రోడ్డు ఎలా వేస్తారు మా రిజిస్ట్రేషన్ భూమిలో రోడ్డు వేస్తే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామన్నారు మా కుటుంబ సభ్యులు ఊరు వారు కలిసి కలెక్టర్ కు బుధవారమే వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ విషయమై వి ఆర్ ఓ ని వివరణ కోరగా.. ఒంటిమిట్ట వెంకటరమణా కుమారుడు రవి తన పొలముకు రోడ్డు కావాలని కలెక్టర్ కు పి జి ఆర్ ఎస్‌లో అర్జీ సమర్పించారు. దీనిపై అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ భూమి సర్వే చేయించి ఒంటిమిట్ట సర్వేనెంబర్ 101/1 లో ప్రభుత్వ భూమి 1.80 సెంట్లు గుట్ట ప్రాంతం కలదని ప్రభుత్వ భూమి ఎక్కడి వరకు ఉంటే అక్కడి వరకు మాత్రమే రోడ్డు వేయగలమని నరసింహారెడ్డి కున్న రిజిస్ట్రేషన్ భూమిలో రోడ్డు వేయలేమని తెలిపారు.

## అల్లుడు చేతిలో అత్త హతం

### - కత్తితో గొంతు కోసి ఆపై స్వర్ణముఖిలో పాతిపెట్టి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** స్వర్ణముఖి నదిలోదారుణం జరిగింది.



అత్త అనే కనికరం లేకుండా అల్లుడు కిరాతకంగా చంపేశాడు. మండలంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భార్యను కాపురంకు పంపడం లేదని అత్తపై కక్ష్య పెంచుకుని హత్యచేసి స్వర్ణముఖి నదిలో పూడ్చి పెట్టాండు. అయ్యప్పరెడ్డిపాళెంకు చెందిన సగుటూరు చెంగమ్మ(45) అనే మహిళను అల్లుడు బోడెద్దుల వెంకయ్య నమ్మకంగా నాయుడుపేటలోని స్వర్ణముఖి నది వద్దకు తీసుకువచ్చి హత్య చేసి నదిలో పూడ్చిపెట్టాడు. చెంగమ్మ మూడవ కుమార్తె స్వాతిని పండ్లూరు గ్రామానికి చెందిన బోడెద్దుల వెంకయ్యకు ఇచ్చి వివాహం చేశారు. అయితే గత కొంత కాలంగా స్వాతి వివాదాల కారణంగా భర్తకు దూరంగా ఉంటుంది. ఈ క్రమంలో అత్త చెంగమ్మ వల్లే తన భార్య తనకు దూరంగా ఉంటుందని కక్ష్య పెంచుకున్న వెంకయ్య అత్త చెంగమ్మను నమ్మ బలికించి షుగర్ ప్యాక్టరీ సమీపంలో ఉన్న స్వర్ణముఖి నది వద్దకు వచ్చి హత్య చేసి నదిలో పూడ్చిపెట్టాడు. ఈ క్రమంలో విషయం బయటకు రావడంతో పోలీసులు వెంకయ్యను అదుపులోకి తీసుకున్నారు. నదిలో పూడ్చిపెట్టిన చెంగమ్మ మృతదేహాన్ని డీఎస్పీ చెంచుబాబు, తహశీల్దార్ మాగర్ల రాజేంద్ర, సీఐ బాబిల ఆధ్వర్యంలో వెలికి తీసి పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో కొంత ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. హత్య చేసిన నిందితుడిని తమకు అప్పగించాలని పోలీసులతో బాధితులు, గ్రామస్తులు వాగ్వివాదానికి దిగారు. చివరకు పోలీసులు బాధితులకు సర్దిచెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు. అత్తను చంపేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## అఖిల భారత్ యాదవ్ మహాసభలను జయప్రదం చేయండి...



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** భారత సైన్యంలో ఆహీర్ రేంజిమెంట్ (యాదవ్ రెంజామెంట్) ను పునర్ధించాలని డిమాండ్ చేస్తూ భారతదేశం మొత్తం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రెజాంగ్ లా కలశ యాత్ర ప్రారం భించిన అఖిల భారత్ యాదవ్ మహా సభలను జయప్రదం చేయండి అంటూ మహాసభల జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్ అన్నారు ఆయన బుధవారం ఇచ్చాపురం నుంచి నిర్వహిస్తున్న కలశ యాత్రలో భాగంగా స్థానిక జాతీయ రహదారిపై మండల బీసీ నాయకులు సకిలాల రమణయ్య యాదవ్ కలశ యాత్రలో పాల్గొంటున్న బిసి యాదవ్ నాయకులకు ఘన సన్మానాన్ని నిర్వహించారు.యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పూలమాలతో శాల్వాలతో ఘనంగా సన్మానించి హారతులతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కలశ ఆంధ్ర రాష్ట్ర యాదవ్ మహాసభ కమిటీ సభ్యులు.ఆంధ్రరాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్,ఆంధ్రరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి యాదవ్,ఆంధ్రరాష్ట్ర జనరల్ సెక్రెటరీ మూర్తి యాదవ్,కార్య నిర్వహణ మరియు తిరుపతి జోన్ అధ్యక్షులు డాక్టర్ మునస్వామి,కలశా యాత్ర కన్వీనర్ దత్తు యాదవ్, డాక్టర్ ఉమాపతి యాదవ్,పుష్పలత యాదవ్, మరియు కలశా యాత్ర దొరవారిసత్రం మండల నాయకులు,వంకా సుధాకర్ యాదవ్,సగిలాల రమణయ్య యాదవ్,సంచి విజయ్ కుమార్ యాదవ్ ఏకొల్లు మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ను కలిసిన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ ఆఫ్ పార్లమెంటరీ లెజిస్లేటివ్ కమిటీ ఆన్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ కార్యక్రమానికి విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లను బుధవారం రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువులతో వేరువేరుగా ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో హస్త కళాకారులు తయారుచేసిన వస్తువులను మార్కెట్లోకి విడుదల చేసి వారి ఆర్థిక ఎదుగుదలకు చెప్పటాల్సిన పలు చర్యలను వారి దృష్టికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తీసుకెళ్లారు.

# హరిహర వీరమల్లు సక్సెస్ కావాలి

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** హరిహర వీరమల్లు సినిమా సక్సెస్ కావాలంటూ జనసేన పార్టీ శ్రేణులు అన్నదానం బుధవారం ఉదయం గ్రూప్స్ థియేటర్ వద్ద అన్నదాన పంపిణి చేశారు. పేదలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నదానం పంపిణి చేశారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యాక విడుదల అవుతున్న తొలి చిత్రం హరిహర వీరమల్లని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. బుధవారం రాత్రి ప్రీమియర్ షోతో హరిహర వీరమల్లు థియేటర్స్ లో ప్రదర్శన మొదలవుతుందని ఆయన తెలిపారు. గురువారం నుంచి ప్రపంచవ్యాప్తంగా హరిహర వీరమల్లు థియేటర్స్ లో విడుదల అవుతుందని ఆయన చెప్పారు. హరిహర వీరమల్లు భారీ సక్సెస్ సాధించడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి, సానే శ్రీనివాస్ రాయల్, బాబ్జీ, కొండా రాజ్ మోహన్, దినేష్ జైన్, రమేష్ నాయుడు, మాధవరావు, శిరీషా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# బిజేపి జిల్లా కార్యదర్శిగా బెజవాడ విజయమ్మ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** జిల్లా భారతీయ జనతాపార్టీ కార్యదర్శిగా సూళ్లూరుపేట పట్టణానికి చెందిన పేదింటి మహిళ బెజవాడ విజయ నియమితులైనారు. 13 సంవత్సరాలుగా బిజేపికి సేవ చేస్తూ నాయుకులు, ప్రజలు మన్ననలు పొందుతూ బీజేపి. రాష్ట్ర మహిళా మోర్చ ఎగ్జిక్యూటివ్‌గా భాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. అంతే కాకుండ పార్టీ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించిన తూ.చా తప్పకుండా హాజరు కావడం ఆమెకు అలవాటు అదే విధంగా సూళ్ళూరు పేట పట్టణ, ప్రాంతంలో ఉన్న అనాదాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, రక్త దాన, లాంటి కార్యక్రమాలకు వారి సన్నిహితులతో కలిసి ఏర్పాటు చేశేవారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలుపు కోసం క్రియాశీలక పాత్ర పోషించారు. ఈ మె కష్టాన్ని రాష్ట్ర, జిల్లా నాయుకులు గుర్తించి నందుకు ఆమె ధన్యవాదాలు తెలియ జేశారు.



# వైకాపా విభాగం జిల్లా సెక్రెటరీగా ఇంద్రేష్ యాదవ్

**వి.కోట, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్‌సిపి విభాగం జిల్లా సెక్రెటరీగా నియమితులైన ఇంద్రేష్ యాదవ్ .వై.యస్.ఆర్.సిపి కేంద్ర కార్యాలయం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించినందుకు సంతోషిస్తున్నాను. అదేవిధంగా జిల్లాకు పెద్ద దిక్కు అయినా మా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. పార్టీకి నిరంతరం సేవలు చేస్తూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన వారికి అధిష్టానం ఎప్పుడూ గుర్తిస్తుందని సంతోష వ్యక్తం చేశాడు. ఈ పదివి రావడానికి సహకరించిన పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ,రాష్ట్ర కార్యదర్శి పి.యన్. నాగరాజు, వి.కోట మండల పార్టీ అధ్యక్షుడు యం.పి.పి యువరాజుకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశాడు.



# విధుల నుంచి తొలగిస్తాం : డీఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం పాఠశాలలో ఎసిటీగా విధుల నిర్వహిస్లున్న పి దేవరాజులు 2022 జూన్ 27వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ నుంచి పలు మార్లు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎంఈఓ లేఖలు పంపినప్పటికీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారన్నారు. సదరు ఉపాధ్యాయుడు మరో మూడు రోజులలోపు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో హాజరై సంజాయిషీ ఇవ్వాలని లేనిపక్షంలో విధుల నుంచి శాశ్వతంగా తొలిగిస్తామని హెచ్చరించారు.

# అంటువ్యాధులు రాకుండా నివారించడమే మన అందరి బాధ్యత



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** చౌడేపల్లిలో గల మేదరదొడ్డి నందు అంటువ్యాధులపై ఇంటింటికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి గంగయ్య ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య సిబ్బంది మేదరదొడ్డిలో ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా కాంచి చల్లా నీటిని తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఏదైనా అవస్థలు వస్తే వెంటనే ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు పొందాలన్నారు. అనంతరం అంటువ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం

## - ఇంచార్జ్ డిఐఈఓ దయానంద రాజు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఇంటర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని ఇంచార్జ్ డి ఐ ఈ ఓ దయానంద రాజు తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక పిసిఆర్ కళాశాల నందు డి ఐ ఈ ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దయానంద రాజు మాట్లాడుతూ, 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యం మేరకు అడ్మిషన్లు చేయడం జరుగుతున్నదని, 2024- 2025 విద్యా సంవత్సరంలో 27,331 మంది విద్యార్థులు అడ్మిషన్ కాగా, 2025 -2026 విద్యా సంవత్సరానికి ఇప్పటి వరకు 27,303 మంది విద్యార్థులు కళాశాలలో చేరడం జరిగిందన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఇంటర్ అడ్మిషన్లు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలు చదువుతున్న 28 వేల 166 మంది విద్యార్థులకు 36 కోట్ల 61 లక్షల 58 వేల రూపాయలు తల్లికి వందనం పథకం ద్వారా ప్రభుత్వం అందించడం జరిగిందని, కళాశాలలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలను అందించడం జరిగిందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.

# హాకింగ్స్ స్కూల్ విద్యార్థికి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 3వ ర్యాంక్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం స్థానిక హాకింగ్స్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సాయి చరణ్ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించినట్లు పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ హాఫీజ్ పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన సభలో విజేత సాయి చరణ్‌ను, అతని తల్లిదండ్రులను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ హాఫీజ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నతనం నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలని, ఆ లక్ష్యాలను సాధించే దిశగా బాల్యం నుండే పునాదులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హాకింగ్స్ పాఠశాలలో బోధించే సీబీఎస్ఈ సిలబస్ వలన తమ కుమారుడు శిక్షణ లేకుండానే రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంక్ సాధించడానికి తోడ్పడిందన్నారు. తమ కుమారుడు ఇవాళ విజేతగా నిలవడానికి కారణమయ్యాయని సాయి చరణ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ విజేతగా నిలిచిన సాయిచరణ్ ను ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ షబ్బీర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణాసింగ్ చౌహన్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

**పలమనేరు మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ నిర్వహించారు. పలమనేరు రూరల్ మండలంలో ని కోలమాసనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడము జరిగినది. ఇందులో భాగంగా వాతావరణ మార్పులు జరుగుతున్నందున పి.ఎస్.సి. కి వచ్చు ప్రజలకు దోమల వలన వ్యాధుల గురించి తెలియజేయాలని అదేవిధంగా గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తల అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని దోమకాటు వలన వచ్చు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధుల గురించి తెలియజేసే వాటి నివారణకు ప్రజలు వ్యక్తిగత శుభ్రత ను పరిసర శుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్క పౌరుడిని చైతన్య పరచాలని ఈ విషయాన్ని ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేసి వాటి ప్రణాళికలను తయారుచేసి ఆ విధముగా జరుగునట్లు అబ్జర్వ్ చేయాలని మెడికల్ ఆఫీసర్ కు సూచనలు ఇవ్వడం జరిగినది. ఇందులో మునుపటి వారంలో నమోదైన జ్వరం కేసులను గుర్తించిన వారికి మలేరియా డెంగు రాపిడ్ టెస్టులను చేయాలని సూచించడం జరిగింది. గత పది రోజులుగా మామూలు గొంతు నొప్పి జలుబు బాడీ పెయింట్స్ మొదలగు కేసులు నమోదవుతుందని ప్రజలలో వేడి నీటిని మాత్రమే తాగాలని చల్లటి పదార్థములను ఉపయోగించకూడదని ఆహార పదార్థాలను వేడివేడిగా తినాలని ఇంటి చుట్టుప్రక్కల మంచినీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించాలని ఈ విధమైనటువంటి కార్యక్రమాలు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో జరుగునట్లు ఆరోగ్య కార్యకర్తలు వ్యవహరించాలని సూచించడం జరిగింది. అనంతరం గంగవరం కో లమాసనపల్లి పి.ఎస్, సి లోని ల్యాబ్ ను సందర్శించి రికార్డులను తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్ అనౌఖి సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎర్రచందనం దుంగలు పట్టివేత

## - ఇద్దరు స్మగ్లర్లు అరెస్ట్ : లారీ స్వాధీనం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి - చిత్తూరు జాతీయ రహదారిలో పనపాకం వద్ద చేపట్టిన వాహన తనిఖీల్లో 9ఎర్రచందనం దుంగలు, లారీని స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ పీ. నరేష్ టీమ్ చిత్తూరు జాతీయ రహదారి పనపాకం సమీపంలోని సి. మల్లవరం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. మంగళవారం రాత్రి ఒక లారీ అటుగా వచ్చి తనిఖీలు చేయడం చూసి అపి చేశారు. అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. వీరిని కర్నాటక వాసులుగా గుర్తించారు. ఆ లారీలో 9ఎర్రచందనం దుంగలు లభించాయి. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# చరిత్రలో చిరస్థాయిగా కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి

## - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ గౌని వారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ల కృషి ఫలితంగా వేల కోట్ల పెట్టుబడులతో పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదన్నారు. సకల సదుపాయాలతో ప్రజా రాజధానిగా అమరావతి నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుంది అన్నారు. ప్రత్యేకించి ప్రజల సౌకర్యార్థం 240కి పైగా సేవలను వాట్సాప్ ద్వారా ప్రజలకు చేరువ చేయడం జరిగిందన్నారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో అమలు చేయడం జరిగిందన్నారు. ఒక ఇంటిలో ఎంతమంది చదువుకుంటూ ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందన్నారు. మహిళలకు ప్రభుత్వ రాయితీ వివరాలతో టికెట్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ఈ పథకం అమలుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారన్నారు.

# పి 4పై అవగాహన సదస్సు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబ ునాయుడు అభివృద్ధిపై పి4 కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కార్వేటినగరం మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పి 4 కార్యక్రమానికి స్థానిక సర్పంచి ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో మధుసూదన్, ఈవో నాగరత్నమ్మ, పంచాయతి కార్యదర్శి సెల్వి, సచివాలయ సిబ్బంది, సంఘమిత్రాలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## స్విమ్స్‌లో నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించిన టీటీడీ చైర్మన్





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్విమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వివిధ విభాగాలకు సంబంధించిన భవనాలను టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు పరిశీలించారు. టీటీడీ ఈఓ జె.శ్యామల రావు, స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీ కుమార్‌లతో కలిసి బుధవారం కార్డియాక్ న్యూరో సైన్సెస్, స్విమ్స్ పాత భవనం, స్టాఫ్ క్వార్ట్సలను పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్విమ్స్ ఆసుపత్రి అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, నిర్మాణంలో ఉన్న పనులు మరింత నాణ్యంగా చేప్టటాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులు, డిజైన్లు, వైద్య పరికరాలు, సిబ్బంది తదితర అంశాలను నిర్ణీతసమయానికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు అధికారులను ఆదేశించారు. అంతకుముందు, స్విమ్స్ ఆసుపత్రి పనుల పురోగతిపై బుధవారం చైర్మన్ సిమ్స్ పరిపాలనా భవనంలోని సమావేశం మందిరంలో ఈఓ జె.శ్యామలరావుతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిమ్స్‌లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ విభాగాలకు సంబంధించిన వివరాలపై స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి కుమార్, టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, ఎన్.సదా శివరావు, జేఈవో వి.వీరబ్రహ్మం, సిఈ టివి సత్యనారాయణ, ఎస్ఈలు మనోహర్, శ్రీవేంకటేశ్వర్లు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, వైద్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## తాగునీరు వృథా కాకుండా పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టండి

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని ప్రజలకు సరఫరా అయ్యే తాగునీటి పైపులైన్లు మరమ్మత్తులు చేసి నీరువృథా కాకుండా అరికట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని 45వ వార్డులో ప్రజల నుండి వచ్చిన సమస్యలను కార్పొరేటర్ అనీష్ కుమార్, అధికారులతో కలసి పరిశీలించారు. కమి షనర్ మా ట్లా డు తూ నగరంలో పలుచోట్ల త్రాగునీటి పైప్ లైన్ పగిలి నీరు వృథా అవుతోందని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేయించాలన్నారు. తాగునీటితో మురుగునీరు కలవకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలు ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలన్నారు. కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద జరుగుతున్న డ్రైనేజీ కాలువ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ రవి, ఏసిపి మూర్తి, డీఈలు రమణ, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



### ఆగష్టు 4, 5 తేదీల్లో ఆన్‌లైన్‌లో

## మొబైల్ ఫోన్లు ఈ-వేలం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన ఉపయోగించినవి / పాక్షికంగా దెబ్బతిన్న (73) లాట్ల మొబైల్ ఫోన్లను ఆగష్టు 4వ తేదీ నుండి 5వ తేదీ వరకు టిటిడిలో ఆన్‌లైన్ ద్వారా ఈ వేలం (ఆన్‌లైన్) వేయను న్నారు. వీటిలో కార్భన్, ఎల్‌వైఎఫ్, నోకియా, శాంసంగ్, లావా, ఐటెల్, లెనోవా, ఫిలిప్స్, ఎల్.జి, సాంసుయ్, ఒప్పో, పోకో, ఏసర్, పానా సోనిక్, హానర్, వన్ ప్లస్, బ్లాక్ బెర్రీ, జియోనీ, మైక్రో సాఫ్ట్ , ఆసస్ , కూల్ పాడ్, హెచ్.టి.సి, మోటోరోలా, టెక్నో, ఇంఫినిక్స్, రియల్ మీ, హువాయ్, సెల్కన్, వివో, మైక్రోమాక్స్ ఇతర మొబైల్ ఫోన్లు 25180, 25181, 25182, 25183 ఆన్‌లైన్‌లో ఈ వేలం వేయనున్నారు.ఆసక్తి కల్గిన బిడ్డర్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ - కొనుగోలు పోర్టల్‌లో రిజిస్టర్ అయిన బిడ్డర్లు వేలంలో పాల్గొనడానికి అర్హులు. ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్ (వేలములు)/ ఏఈవో (వేలములు), టిటిడి, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో https://konugolu.ap.gov.in లేదా టిటిడి వెబ్ సైట్ www.tirumala.org లేదా 0877 - 2264429 ఫోన్ నెంబర్ ద్వారా గాని సంప్రదించగలరు.

## హైవే పనులను నాణ్యతగా చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎన్‌హెచ్40 హైవే పనులను నాణ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా గుడిపాల మండలంలోని నంగమంగళం వద్ద రోడ్డు బ్రిడ్జ్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, తదితరులు పాల్గొన్నారు. గుడిపాల మండలంపై ఉన్న ఎన్ హెచ్ -40 హైవే నందు జరుగుతున్న రోడ్డు పనుల, నంగమంగళం ఫ్లైఓవర్ ఎంసీఆర్ క్రాస్ ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కూడలిలో. ప్రమాదక హెచ్చరికలు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు అనంతరం సిఎంసీ ఆసుపత్రి ఫ్లైఓవర్ బ్రిడ్జ్, పనులను పరిశీలించారు ముఖ్య జంక్షన్స్‌లో రేడియం స్టిక్కర్స్, లైటింగ్, జీబ్రా క్రాసింగ్ లైన్స్, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత కన్స్ట్రక్షన్ వారికి సీఎంసి ఆసుపత్రి అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ప్రతినిధి ప్రిన్సెస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## బర్డ్‌లో సర్జరీల వెయింటింగ్ సమయాన్ని తగ్గించేందుకు చర్యలు

### టీటీడీ చైర్మెన్ బీఆర్ నాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలోని బర్డ్ ఆసుపత్రిలో సర్జరీల సమయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని టీటీడీ చైర్మెన్ బీఆర్.నాయుడు వైద్యులకు సూచించారు. తిరుపతి శ్రీ పద్మావతీ గెస్ట్‌హౌస్‌లోని సమావేశ మందిరంలో బర్డ్ ట్రస్ట్ నిర్వహణపై బుధవారం టిటిడి ఈవో జె.శ్యామలరావుతో కలిసి టిటిడి ఛైర్మెన్ సమీక్షించారు. టిటిడి ఛైర్మెన్ మాట్లాడుతూ బర్డ్ ఆసుపత్రికి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, గత కొంత కాలంగా బర్డ్ ఆసుపత్రి నిర్వీర్యం అయింది, తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. బర్డ్‌లో వైద్యసేవలకు గ్రామీణ ప్రాంతాల రైతులకు, నిరు పేదలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సర్జరీలకు వెయి టింగ్ సమయాన్ని తగ్గించేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది, మందులు, పరికరాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మోకాలి మార్పిడి, తదితర శస్త్ర చికిత్సలకు ఉపయోగించే అవసరమైన విదేశీ పరికరా లను మరింత నాణ్యంగా ఉండే వాటిని ఎంపిక చేసుకుని భారతీయ ధరలకు అనుగుణంగా సేకరించాలని సూచించారు. టిటిడి ఈఓ జె.శ్యామలరావు మాట్లాడుతూ శ్రీ పద్మా వతీ చిన్న పిల్లల హృదలాయంలో చిన్న పిల్లల హార్ట్ ఆపరేషన్లకు దాతలు విరాళం ఇచ్చే ఆపన్న హృదయ స్కీం ఉందని, అదే విధంగా బర్డ్‌లో కూడా పేద వర్గాల వారికి సర్జరీలు చేసేందుకు దాతల నుండి విరాళం సేకరించే అంశంపై టిటిడి జేఈవో, ఎఫ్ఏ అండ్ సీఏవో, బర్డ్ డైరెక్టర్ సంయుక్తంగా నివేదిక తయారు చేయాలని సూచించారు. బర్డ్ ఆసుపత్రిని అందరికి అందుబాటులో ఉండేలా తయారు చేయాలన్నారు. అవసరమైన అధునాతన పరికరాలను నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## గ్రామాలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గ్రామాలలో చెత్త నుండి సంప్ర తయారి కేంద్రాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా పరిషత్ కార్యనిర్వక అధికారి రవికుమార్ నాయుడు అన్నారు. కార్వేటినగరం మండలం, టీ కే ఎం పేట గ్రామ పంచాయతీలో డోర్ టు డోర్ చెత్త సేకరణ ,పారిశుధ్య నిర్వహణ ఆకస్మిక తనిఖీ చెయ్యడం జరిగింది, మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రమౌళి, డిప్యూటీ ఎం.పి.డి.ఓ మధుసూదన్ పంచాయతీ కార్యదర్శి పూర్ణిమ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్వేటి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని టి కేయంపేట పంచాయతీ పరిధిలో ఉన్న రాజుల కండ్రిక గ్రామములో తెలిసిన కారేటి గంగమ్మ కొలుపు సందర్భంగా బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు, సాయంత్రం అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు, రాత్రికి ఆలయం వద్ద పొంగు పాలు తోడే కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ సానిటరీ సూపర్వైజర్ ధనమ్మ ఆగడాలు అరికట్టండి - సిపిఐ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సానిటిరీ సూపర్వైజర్ థనమ్మ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ ధనమ్మకు విద్యా అర్హత లేకపోయినప్పటికీ గత గవర్నమెంటులో ఆమె సూపర్వైజర్ ఈ గవర్నమెంట్లో ఆమె సూపర్వైజర్ ఈమెకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండడంతో ఎన్నో సంవత్సరాలుగా హాస్పిటల్లో పనిచేస్తున్న వర్కర్ మునమ్మని నీ నిర్దాక్షిణ్యంగా చిన్న చిన్న



కారణాలతో వారి మీద రుద్ది వారినీ విధుల నుండి తొలగిస్తూ తమ సొంత కుటుంబంలో 6 మంది ఇప్పటికే ఉన్నారు ఉన్నప్పటికీ బంధువులను విధుల్లోకి చేర్చుకుంటూ ఉండడం గమనార్హం. నిన్నటి దినం గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న మునెమ్మను పనినుంచి తొలగించింది దీనికి కారణం తన కుమారుడు హాస్పిటల్లో చావు బతుకుల మధ్య ఉండడంతో లీవ్ పెట్టడంతో పనిలేకి రాలేదని పని నుంచి తొలగించింది చిన్నాచితక జీతాలతో హాస్పిటల్ నమ్ముకుని పని చేస్తున్న వర్కర్స్‌ను తొలగించడం దారుణం అన్నారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని విధుల నుండి తొలగించిన మునేమ్మను విధులలోకి తీసుకోవాలని కోరారు.

# ప్రకృతిని ప్రేమిస్తూ, పరిరక్షిస్తూ, ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తేనే మానవాళికి మనుగడ

**- బి.ఎన్.సి విద్యా సంస్థల చైర్మన్ - బి.సి.నాగరాజు**



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాల- ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో బుధవారం ఘనంగా వనమహోత్సవం కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ నందు ముఖ్య అతిధులుగా డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ - సమీర్ భాషా , బీట్ ఆఫీసర్లు %-% సుధాకర్, మధు దేశవంత్ పాల్గొని విద్యార్థులతో కలసి కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఎన్.సి విద్యా సంస్థల చైర్మన్ - బి.సి.నాగరాజు మాట్లాడుతూ నేటి పారిశ్రామికీకరణ యుగంలో, పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యం, ఎందుకంటే కొన్ని దశాబ్దాలుగా చెట్లను విచక్షణారహితంగా నరికివేయడం వల్ల పర్యావరణం దిగజారిపోయిందని , దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలో వేగంగా మార్పులు కనిపిస్తున్నాయని , ప్రపంచంలో క్షీణిస్తున్న పర్యావరణ సమతుల్యత ,పెరుగుతున్న కాలుష్యంతో పోరాడుతోందని, ఈ తీవ్రమైన సమస్యలను అధిగమించడానికి ఏకైక మార్గం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణాన్ని పచ్చగా మార్చడమే అని తెలిపారు. చెట్ల సంరక్షణ పై ప్రజల్లో అవగాహన ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని దీని కోసం సరైన, సమర్థవంతమైన పరిష్కారాలు అవసరమని పేర్కొన్నారు. అనంతరం సంస్థ వైస్ చైర్మన్ - ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమిస్తూ, పరిరక్షిస్తూ, ప్రకృతితో కలిసి జీవనం సాగిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని ,విచక్షణ మరిచి మనిషి తన అవసరాలు తీర్చుకోవడమే లక్ష్యంగా సాగిస్తున్న కార్యకలాపాలు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, కరువు కాటకాలు, వరదలు, పలు జీవజాతుల అంతర్ధానం, భూతాపం, సముద్రమట్టాల పెరుగుదల, రుతువుల్లో అవాంఛనీయ మార్పులు వంటి ప్రతికూల పరిస్థితులు మానవాళిని ప్రమాదంలోకి నెడుతున్నాయని పేర్కొన్నారు. ఈ వైపరీత్యాలు ఇలాగే సాగితే మానవాళి మొత్తం వినాశనం దిశగా పయనించే రోజు ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యాచరణకు తోడు, విద్యార్థులు కూడా పర్యావరణ పరిరక్షణకు పూనుకున్నప్పుడే ఆశించిన లక్ష్యాలు సాధ్యమవుతాయని అయన పేర్కొన్నారు. పచ్చదనం పెంపుదలకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒకరూ కలిసి రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సుధాకర్ బాబు , వైస్-ప్రిన్సిపాల్ డా బాస్కరన్, ఆర్. అండ్ డి. డైరెక్టర్ - డా. ఎన్.కోదం డరామయ్య, ఎన్ఎస్ఎస్. విభాగం కోఆర్డినేటర్లు మాధవన్, గంగాధరన్, డాక్టర్ సి.జి.శరవణ, విభాగాధిపతులు, పి.ఆర్.ఓ. - ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు , ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీకి కుటుంబ సాధికారిక సారథులే కీలకం





**కుప్పం, మేజర్‌న్యూస్:** టీడీపీకి కుటుంబ సాధి కారిక సారథులే కీలకమని పార్టీ మండల పార్టీ అధ్య క్షులు ప్రేమ్‌కుమార్ తెలిపారు. కుప్పం మండల పరిధిలోని అడవి బూదుగూరు, కొటాలూరు పంచాయతీలో బుధ వారం కేఎస్ఎస్ సమావేశంను నిర్వహించారు. ప్రతి 30 ఓట్లకు కుటుంబ సాధికార సారదులు పూర్తి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుం దని చెప్పారు. కుటుంబ సాధికార సారధులుగ నియమించబడే వారికి తప్పనిసరిగా మెంబర్‌షీప్ ఉండాలని, వారికి కేటాయించిన ఓటర్లకు కుటుంబ సాధికార సారదులు నిరంతరం అందుబాటులో ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో కుప్పం ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, డాక్టర్ వెంకటేష్, అడవి భూదుగురు మాజీ ఎంపిటిసి కృష్ణమూర్తి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు తొలి విడతలో జాబితా విడుదలలో జాప్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు తొలి విడత జాబితా మంగళవారం విడుదల చేస్తామంటూ ప్రకటించిన అధికారులు సాంకేతిక కారణాతో జాబితా విడుదలలో జాప్యమైనట్లు ప్రకటించారు. దీంతో మంగళవారం ఉదయం నుంచి ఫోన్లకే పరిమితమైన తల్లిదండ్రులు, విద్యార్థులకు నిరాశే మిగిలింది. బుధవారం సైతం అదే పరిస్థితి కొనసాగడంతో నిరుత్సాహానికి గురైవిద్యార్థులకు సాయంత్రం 6గంటలకు కాస్త ఊరట లభించింది. ఎట్టకేలకు తొలివిడత సీట్ల కేటాయింపు జాబితా విడుదలైంది. దీంతో తల్లిదండ్రులు విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. తాము ఎంపిక చేసుకున్న కళాశాలలో సీట్లు సాధించిన విద్యార్థులు ఈనెల 27వ తేదీలోపు సంబంధిత కళాశాలలో రిపోర్ట్ చేయాల్సి ఉంది.



## అఖిలయాదవ కలశ యాత్రకు శ్రీకాళహస్తిలో ఘనంగా స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** అఖిల భారత యాదవ సంఘం చేపట్టిన రెజెంగ్లా పవిత్ర కలశ యాత్ర శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం పలికి ప్రారంభించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. యాదవ కులస్తులకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, టిడిపి ఎల్లవేళలా యాదవులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే కలశ యాత్రలో ఓబీసీలను చైతన్యం చేసి చట్టసభల్లో ఓసీబీలకు రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యమని యాదవ సంఘం జాతీయ నాయకులు సోము ప్రకాష్ యాదవ్ ప్రకటించారు. అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రెజెంగ్లా పవిత్ర కలిశాయాత్ర శ్రీకాళహస్తి చేరుకుంది. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి యాత్రకు స్వాగతం పలికి ర్యాలీని ప్రారంభించారు. యాదవ సంఘం వర్ధిల్లాలి, ఓబీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి ఎల్లప్పుడు యాదవులకు అండగా నిలుస్తుందని, టిడిపి అధికారంలో ఉంటే యాదవులకు వివిధ పదవుల్లో అధిక ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేశారు. అఖిల భారత యాదవ సంఘం జాతీయ నాయకులు సోము ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ యాదవల్లో చైతన్యం తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఓబీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా యాత్ర చేపట్టినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కులగణనను స్వాగతిస్తున్నామని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి యాదవ సంఘం నాయకులు కామేష్ యాదవ్, కృష్ణ యాదవ్, మునిరాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జల సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే, సోంప్రకాష్ యాదవ్ అఖిల భారత యాదవ సంఘం జాతీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్లలో ట్రైబల్ సెల్ ఏర్పాటు చేయాలి

**ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్టీకి సంబంధించిన రోస్టర్ కచ్చితంగా అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలి**

**గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**

**ఏపి స్టేట్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డి.వి.జి శంకర్ రావ్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ఏరియా హాస్పిటల్లలో ట్రైబల్ సెల్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్ పర్సన్ డివిజి శంకర్ అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ విసీ హాల్ నందు గిరిజన సంక్షేమం, అభివృద్ధికి తీసుకున్న చర్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్ పర్సన్ డిఆర్ఓ నరసింహులు, జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో గిరిజనులు ఎక్కువ శాతం మైదాన ప్రాంతాల్లో అక్కడక్కడ నివసిస్తుంటారు కనుక వారు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారు కనుక వారి సమస్యలను వారు నేరుగా చెప్పుకోలేని పరిస్థితులలో ఉంటారు కాబట్టి అధికార యంత్రాంగమే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై వారికి ఎంత మాత్రం అవగాహన ఉందని అధికారులు గ్రహించి వారికి విద్యా, వైద్యం కి సంబంధించి ప్రతి పథకంపై వారికి అవగాహన కల్పించాల్సి ఉందని తద్వారా వారికి లబ్ధి చేకూర్చాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో గిరిజనులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు శాఖను ఆదేశించారు. వడమాలపేట మండలం బంగారు రెడ్డి కండ్రిగకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజన సంఘం నాయకులు ఎస్టీ చైర్పర్సన్‌ని కోరగా వారు సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. దేశ ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి గిరిజనుల అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి అడుగుజాడల్లో అధికార యంత్రాంగం నడుస్తూ గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. అటవీ ఉత్పత్తులను సేకరించడానికి గిరిజనులకు గుర్తింపు కార్డులు జారీ చేయవలసినదిగా అటవీ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని గిరిజన సంక్షేమ హాస్టల్లో ప్రతి 15 రోజులకు ఒకసారి డాక్టర్ సందర్శించి ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా లేదా అని తెలుసుకొని అవసరం అయితే వైద్య సదుపాయం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్టీకి సంబంధించిన రోస్టర్ కచ్చితంగా అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్టి విద్యార్థులు చదువుతున్న స్కూల్లను గుర్తించి వారి ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు. గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిఆర్ఓ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జిల్లా స్థాయిలో సంక్షేమం అభివృద్ధిపై ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు రెండు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయిలో నెలకొన్న గిరిజన ప్రాంతాలకు సంబంధించిన సమస్యలను, ఈ సమావేశంలో చర్చించిన పలు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్టీ కమిషన్ చైర్మన్ కి విన్నవించుకున్నారు. అలాగే స్టేట్ లెవెల్ పాలసీలో భాగంగా జిల్లాలో నెలకొన్న సమస్యలలో ముఖ్యమైనది గిరిజన ప్రాంతాలలో ఉన్న స్కూల్ హ్యాబిటేషన్ కి సంబంధించినది ఒకటి అని దీనిపై చైర్మన్ దృష్టి పెట్టి రాష్ట్రస్థాయిలో చర్చించి సమస్యను పరిష్కరించేలా చూడాలన్నారు. ఎస్టి కుటుంబానికి చెందినవారు నోటరీ అవసరం లేకుండా ఆధార్ కార్డు పొందుటకు సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.డి వసంత భాయ్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్, డిప్యూటీ ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మృణాళిని, అసిస్టెంట్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జాన్సన్, డిఆర్డిఏ లైవ్లీహుడ్ ఏపిఎం జ్యోతి, డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రసాదరావు, పీడీ డ్వామా శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ దయాకర్, డిఎంహెచ్వో బాలకృష్ణ నాయక్, డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజా సోము, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇరువారం చిరంజీవి, అసిస్టెంట్ డైరెక్టర్ డీఈవో కార్యాలయం తిరుపతి, ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహాదారు మండల సభ్యులు ఎం.సుబ్బయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన సదస్సు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని యూత్ హాస్టల్‌లో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం విభాగం వారు సమాచార హక్కు చట్టం-2005పైన మహిళా సంఘం సభ్యులు, మహిళలకు, రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విభాగంలో ఉన్నటువంటి ఎలాంటి సమాచారం అయినా తెలుసుకోవాలి అనుకున్న వారు సమాచార హక్కు చట్టం -2005 నిబంధనల ప్రకారం వారు చలానా కట్టి తగు సమాచార నిమిత్తం అప్లికేషన్ దాకల్ చేసుకున్న వారికి 30 రోజులలోపు వారికి కావాల్సిన సమాచారాన్ని వారికి పోస్ట్ ద్వారా గాని లేదా సంబంధిత డాక్యుమెంట్స్ ద్వారా గాని సమాచారం అందించడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఏ .షణ్ముగం వివరించారు. ఈ సమాచార హక్కు చట్టం – 2005 ప్రకారం ఎలాంటి సమాచారం అయినా కూడా సంబంధిత డిపార్ట్మెంట్స్‌లలో మనం చలనా కట్టి మనకు కావలసిన సమాచారాన్ని 30 రోజుల లోపు తెలుసుకోవచ్చు అని ఈ చట్టం ప్రాముఖ్యత గురించి మహిళా సంఘం సభ్యులకు, మహిళలకు, రైతులకు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కూడా సమాచార హక్కు చట్టం 2005 పైన ఒక రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభిరెడ్డి, మహిళా సంఘాల సభ్యులు మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




## అట్లూరి శ్రీనివాసులుకు ఘన సన్మానం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండవ సారి నియమితులైన, స్మార్ట్ సిటి సొసైటీ సభ్యులు అట్లూరి శ్రీనివాసులును బుధవారం స్మార్ట్ సిటి కార్యాలయంలో స్మార్ట్ సిటి సొసైటీ అధ్యక్షులు తాండవమూర్తి, కార్యదర్శి గోపి నాయక్,ఉపాధ్యక్షులు మురళి,సత్య, శ్రీనివాస మూర్తి, సభ్యులు శివ కుమార్ వరదరాజ, స్వామి,రమేష్,శివ, కృష్ణసింగ్, చంద్ర, శ్రీనివాస్ బాబు, అశోక్ కుమార్, వరదరాజులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.



## మహా నంది అవార్డు స్వీకరించిన విజయకుమార్

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** మహా నంది "అవార్డు అందజేయడం పట్ల చుడ చైర్మన్ కఠారి హేమలత హర్షం వక్తం చేశారు.బుధవారం స్థానిక చుడ కార్యాలయంలో జరిగిన విజయకుమార్ రచించిన 'నా యూరోప్ యాత్ర ' పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. కఠారి హేమలత మాట్లాడుతూ నిత్యం సాహితీ, సేవా రంగాలలో విశిష్ట సేవల్ని గుర్తించి కర్నాటక తెలుగు వెలుగు సాహితీ వేదిక మహానంది అవార్డుతో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. రచయితను హేమలత సత్కరించారు. మరిన్ని రచనలు చేయాలని ఆమె సూచించారు. రచయిత ఇతర రచయితలు చుడ చైర్మన్‌ను ఘనంగా సత్కరించారు.అనంతరం ఈ కార్యక్రమంలో రచయితలు హరి నాయుడు, గిరిధరన్, పసపల హరికృష్ణ, పాడి రమేష్, మురుగేష్, గాయకుడు నాగరాజులను హేమలత సత్కరించారు.



## 24న కాంట్రాక్ట్ అధ్యాపకులకు కౌన్సెలింగ్

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 30, 2025 వరకు పని చేసిన ఒప్పంద అధ్యాపకుల కొనసాగింపునకు ఈ నెల 24న పివికేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర బుధవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు 2024-25 విద్యా సంవత్సరానికి ఒప్పంద అధ్యాపకులు కౌన్సెలింగ్కు హాజరుకావాలన్నారు.

## హస్తకళా ప్రాంగణాలు ఏర్పాటు చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ సమాజంలో గొప్ప స్థానాన్ని సొంతం చేసుకున్న హస్తకళలను ఆదరించి, వాటి అభివృద్ధికి దోహదం చేసేలా ప్రత్యేకంగా హస్తకళా ప్రాంగణాలు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి విన్నవించారు. తిరుపతి జిల్లా పర్యటనకు విచ్చేసిన సత్యప్రసాద్ ని కలిసి శ్రీవేంకటేశ్వర స్వామి వారి దారు శిల్పాన్ని ఆయనకు బహూకరించి, హస్త కళాకారులు ముడిసరుకు సేకరణలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా ముడిసరుకు డిపోలను ప్రభుత్వమే ఏర్పాటు చేసేలా చొరవ చూపాలని కోరారు. హస్త కళాకారులు వారి ఉత్పత్తులు విక్రయించుకునేలా దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ధర్మసత్రాలలో స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కామన్ ఫెసిలిటీ సెంటర్లు నెలకొల్పి కళాకారుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన శిక్షణ, మార్కెటింగ్ మెళకువలను నేర్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. కొయ్యబొమ్మలు, టెర్రకోటా శిల్పాలు, కలంకారీ వస్త్రాలు, చేనేత వస్త్రాలను తయారు చేసే కళాకారుల జీవితానికి భరోసా ఇచ్చేలా అటు ఆరోగ్య భీమా, జీవిత భీమా సౌకర్యాలు ప్రభుత్వమే కల్పించేందుకు కృషి చేయాలని కోరారు.



## అభివృద్ధి జాడలేని లక్ష్మీనగర్ కాలనీ

**కాస్తా వర్షం వస్తే బురద బురదగా వీధులు**

**రోడ్లు డ్రైనేజీలు లేక అవస్థలు పడుతున్న ప్రజలు**

**మౌళిక సదుపాయములు కల్పించాలని వేడుకోలు**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కు చెందిన లక్ష్మీనగర్(లిటిల్ ఏంజిల్స్ స్కూల్ ఏరియా)కు మౌళిక సదుపాయములు లేకపోవడంతో అక్కడి వారు నానా అవస్థలు పడుతున్నారు.గత దశాబ్ద కాలం పైగా మురుగునీటి కాలువలు ఇప్పటికీ లేకపోవడంతో దాదాపు25 ఇళ్ళ నుంచి బయటకు వస్తున్న మురుగునీరు వీధుల గుండా వస్తుండడంతో విధిలేక ఆ మార్గం లోనే ముక్కులు మూసుకొని తిరుగుతూ అనారోగ్యం పాలవుతున్నారు. ఎగుడు దిగుడు రోడ్లతో నిత్యం కుస్తీ పడుతున్నారు. కాస్తా వర్షం కురిసినప్పుడు ఇంటి నుంచి బయటకు రావడం కష్టంగా ఉంటుందని బురదలో ప్రయాణించాలని కాలనీ వాసులు వాపోతున్నారు.ఈ సమయంలో మహిళలు వృద్ధులు చిన్న పిల్లలు పరిస్థితి వర్ణాతీతం అన్నారు.ఇటువంటి రోడ్లపై ద్విచక్ర వాహనాన్ని నడపలేక బురదలో జారి పడిపోయిన సంఘటన లు అనేకంగా ఉన్నాయన్నారు. ఇలా ఒక్క మాటలో చెప్పాలంటే పిల్లలు వీధులలో ఆడుకొనే పరిస్థితి లేదన్నారు. దీనికి తోడు పాములు, విష పురుగులు యధేచ్ఛగా ఇండ్లలో వచ్చేస్తుంటాయన్నారు.ఇంకనూ తమ కాలనీకి కొళాయి కనెక్షన్‌లు,పైపు లైన్‌లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇలా చెప్పుకొంటూ పోతే అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటూ మున్సిపాలిటీ ప్రాంతంలోనే వెనుకబడిన కాలనీగా ఉందని అక్కడి వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనుక ఇప్పటికైనా తమ కాలనీ వాసులకు మునిసిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు కలసి అత్యవసరంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ వాసులు విజయశేఖర్ రెడ్డి, ఆంజనేయులు, ఏ.ఆర్.కుమార్, సెంథిల్ కుమార్, వెంకటాచలం, హరి ప్రసాద్, ధనంజయులు, జిలానీ, కస్తూరి, చంద్రారెడ్డి, జయకుమార్, సుబ్రమణ్యం, శివమోహన్, బాలసుబ్రమణ్యం, సుధాకర్, మాధవ్, వాసుమూర్తి అధికారులను కోరుతున్నారు.

